తరంగాలు
రిపోర్టర్లు కావలెను
అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.
సంప్రదించండి...
94949 23460

ఎడిటర్ : రత్నం నాగరాజు
RNI . TELTEL / 2022 / 83463
జాతీయ దిన పత్రిక
# తరంగాలు
Tharangalu Daily News Paper
ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్
మంగళవారం
18 ఫిబ్రవరి 2025
సంపుటి : 239
సంచిక : 2
పేజీలు : 12
వెల రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa
Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna



## ఢీల్లీ లో భూకంపం

- ఢిల్లీ పరిసరాల్లో స్వల్ప ప్రకంపనలు
- రిక్టర్ స్కేల్ పై భూకంపం తీవ్రత 4.0 గా నమోదు
- అప్రమత్తంగా ఉండాలని ప్రధాని మోడీ హెచ్చరిక

**న్యూఢిల్లీ,తరంగాలు**
:దేశ రాజధాని న్యూఢిల్లీతో పాటు పలు పరిసర ప్రాంతాల్లో సోమవారం భూకంపం సంభవించింది. తెల్లవారుజామున 5.30 గంటల ప్రాంతంలో ప్రకంపనలు చోటుచేసుకోవడంతో ప్రజలు భయాందోళనకు గురయ్యారు. తెల్లవారుజాము కొద్ది సెకన్ల పాటు భూమి కంపించింది. దీంతో భయాందోళనలకు గురైన ప్రజలు భయంతో రోడ్లపైకి పరుగులు తీశారు. రిక్టర్ స్కేల్ పై భూకంపం తీవ్రత 4.0 గా నమోదు అయింది. ఢిల్లీతోపాటు నోయిడా, గురుగాం ప్రాంతాల్లో భూప్రకంపనలు -మిగతా 2 లో



## ఇసుక అక్రమ రవాణా పై ఉక్కుపాదం

### దారి మళ్లితే కఠిన చర్యలు తీసుకోండి..

- ఇసుక అక్రమ దందాపై కఠిన చర్యలు
- నిరంతరం ఇసుక రీచ్‌లను తనిఖీ చేయండి
- ఇసుక అక్రమాలపై సీఎం రేవంత్ సమీక్ష

**హైదరాబాద్,తరంగాలు**
ఇసుక అక్రమ రవాణాపై కొరడా ఝుళిపించాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. అక్రమార్కులను వదిలేది లేదని హెచ్చరించారు. అక్రమదందాకు పాల్పడుతున్న వారిని గుర్తించి చర్యలు తీసుకోవాలని ఆదేశంచారు. సోమవారం -మిగతా 2 లో



## కారణజన్ముడు కేసీఆర్

### కేసీఆర్ కొడుకుగా పుట్టడం నా అదృష్టం : కేటీఆర్

- తెలంగాణ భవన్ లో ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు
- యావత్ తెలంగాణ జాతికి హీరో కేసీఆర్
- రాష్ట్రంలో ఎవరిని కదిపినా మళ్లీ కేసీఆర్ రావాలంటున్నారు
- కేసీఆర్ సత్తా ఏంటో చంద్రబాబు, వైస్సార్‌కు తెలుసు
- మధుసూధనా చారి, ఎమ్మెల్యే హరీశ్ రావు,

**హైదరాబాద్, తరంగాలు**
కారణజన్ముడు కేసీఆర్ కొడుకుగా పుట్టడం తన పూర్వజన్మ సుకృతమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. కేసీఆర్ కేవలం తనకు మాత్రమే కాదు యావత్ తెలంగాణ జాతికి హీరో అని పేర్కొన్నారు. ఉద్యమం కోసం నడుం బిగించిన నాడు మీడియా లేదు, మద్దతు లేద గుర్తుచేశారు. మీడియా, మనీ, మజిల్ పవర్ లేకుండా తెలంగాణను సాధించిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందని -మిగతా 2 లో



## కుల సంఘాలకు హైకోర్టు షాక్

- ఆయా భూముల్లో నిర్మాణాలకు బ్రేక్
- మద్యంతర ఉత్తర్వులు జారీ చేసిన ధర్మాసనం

**హైదరాబాద్,**
కెసిఆర్ హయాంలో వివిధ కులసంఘాలకు కేటాయించిన భూముల్లో ఎలాంటి నిర్మాణాలు చేపట్టవద్దని హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీచేసింది. రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లిలో కమ్మ, వెలమ, విశ్వబలిజ కాపు సంఘాలకు కేటాయించిన భూముల్లో ఇకపై -మిగతా 2 లో



## కులగణన కొరివితో తలగోక్కున్న కాంగ్రెస్

- ముస్లింలను తొలగిస్తేనే బీజెపీ ఆమోదిస్తుది
- కేంద్రమంత్రి బండి సంజయ్ స్పష్టీకరణ

**హైదరాబాద్,తరంగాలు**
కులగణనతో కాంగ్రెస్ కొరివితో తలగొక్కొంటోందని కేంద్రమంత్రి బండి సంజయ్ అన్నారు. బీసీ జాబితాలో ముస్లింలను చేర్చి బిల్లు పంపతామంటే ఆమోదించడానికి మేమేమైనా ఎడ్డోళ్లమా? అని ఆయన వ్యాఖ్యానించారు. ముస్లింలను బీసీ జాబితా నుండి తొలగించకుంటే కేంద్రం ఆమోదించే ప్రసక్తే లేదని, ముస్లింలను -మిగతా 2 లో



## ఢిల్లీ బీజేఎల్పీ సమవేశం 19కి వాయిదా

### సీఎం ఎంపికలో బీజెపీ మల్లగుల్లాలు

**న్యూఢిల్లీ,**
ఢిల్లీ బీజేపీ శాసనసభాపక్ష సమావేశం వాయిదా పడింది. సోమవారం జరగాల్సిన బీజేఎల్పీ సమావేశాన్ని అధిష్ఠానం ఫిబ్రవరి 19 వతేదీ మంగళవారానికి వాయిదా వేసింది. దీంతో తదుపరి సిఎం ఎవరన్న విషయం మరింత ఆలస్యం కానుంది. 8ననే ఫలితాలు -మిగతా 2 లో




## రాహుల్ కులం పేరుతో బీజెపీ వృర్థ రాజకీయం

- కులగణను పక్కదారి పట్టించే యత్నాలు
- బండి వ్యాఖ్యలపై మండిపడ్డ మంత్రి సీతక్క

**హైదరాబాద్,తరంగాలు**
లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీపై కేంద్రమంత్రి బండి సంజయ్ వ్యాఖ్యల పట్ల మంత్రి సీతక్క తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశవ్యాప్తంగా కులగణన చేపట్టి జనాభా ప్రాతిపదికన సంక్షేమ ఫలాలు, రిజర్వేషన్లు కల్పించాలన్నదే రాహుల్ గాంధీ అభిమతమని స్పష్టం చేశారు. బీసీలకు -మిగతా 2 లో

## భారతీయ సంస్కృతికి ఆలయాలే నిదర్శనం

- అవి ఆధ్యాత్మిక కేంద్రాలే కాదు.. అభివృద్ధి సూచికలు
- దేశాభివృద్ధిలో టెంపుల్ టూరిజం కీలక భూమిక
- మన కుటుంబ వ్యవస్థే మనకు నిరంతర బలం
- భక్తుల విరాళాలతోనే పేదలకు సేవచేసే భాగ్యం
- ఇంటర్నేషనల్ టెంపుల్ ఎక్స్‌పోలో సీఎం చంద్రబాబు నాయుడు



**తిరుపతి,తరంగాలు**
భారతీయ సంస్కృతి, సంప్రదాయాలకు, ఆధ్యాత్మికతకు దేవాలయాలు సజీవ సాక్ష్యాలని ఎపి సిఎం చంద్రబాబు నాయుడు అన్నారు. మన దేశ సంస్కృతితో ఆలయాలకు విడదీయరాని అనుబంధం ఉందన్నారు. దేవాలయాలు కేవలం ఆధ్యాత్మిక కేంద్రాలే కాదు.. అభివృద్ధికి ప్రధాన ఆదాయ వనరులని సీఎం చంద్రబాబు అన్నారు. దేవాలయాలు ఆధ్యాత్మిక -మిగతా 2 లో

తరంగాలు
Tharangalu Daily News Paper
RNI. TELTEL / 2022 / 83463

# కారణజన్ముడు కేసీఆర్

(మొదటి తరువాయి)

చెప్పారు. ఎన్ని ఇబ్బందులు వచ్చినా ఉద్యమాన్ని నడిపారు. చావు నోట్లో తలపెట్టి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించారన్నారు. కేసీఆర్ 71వ జన్మదినం సందర్భంగా హైదరాబాద్ తెలంగాణ భవన్‌లో వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండలిలో విపక్ష నేత మధుసూధనా చారి, ఎమ్మెల్యే హరీశ్ రావు, మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్‌తో కలిసి భారీ కేక్‌ను కట్ చేశారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. తెలంగాణను స్వప్నించి సాకారం చేసిన మహోన్నతుడు కేసీఆర్ అని చెప్పారు. రాష్ట్రంలో ఎవరిని కదిపినా మళ్లీ కేసీఆర్ రావాలంటున్నారని వెల్లడించారు. కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రి కావాలనే లక్ష్యంతో అందరం కలిసి పనిచేద్దామన్నారు. కేసీఆర్‌కు శుభాకాంక్షలు తెలిపిన అందరికీ ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణ జాతిది వీరోచితమైన చరిత్ర అని మండలిలో విపక్ష నేత మధుసూదనా చారి అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణ ఎంతో నష్టపోయిందని చెప్పారు. ఈ ప్రాంతానికి జరుగుతున్న అన్యాయాన్ని చూసి కేసీఆర్ చలించిపోయారని తెలిపారు. తెలంగాణ



ఏర్పాటును అడ్డుకునేందుకు ఎన్నో కుట్రలు జరిగాయని వెల్లడించారు. స్వరాష్ట్ర ఏర్పాటు తర్వాత కేవలం ఏడాదిలో దేశం మొత్తం మనవైపు చూసేలా తయారు చేశారని చెప్పారు. తెలంగాణను ఆకాశమంత ఎత్తుకు తీసుకెళ్లిన నాయకుడు కేసీఆర్ అని చెప్పారు. కేసీఆర్ సత్తా ఏంటో చంద్రబాబు, వైస్సార్‌కు తెలుసని వెల్లడించారు.

**కేసీఆర్ అంటే నాలుగుకోట్ల మంది ప్రజల**

**భావోద్వేగం : హరీశ్‌రావు**

కేసీఆర్ అంటే నాలుగు కోట్ల మంది ప్రజల భావోద్వేగమని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. కేసీఆర్‌కు తెలంగాణకు ఉన్న బంధం పేగు బంధమని చెప్పారు. కేసీఆర్ ది తెలంగాణ ప్రజలది తల్లీబిడ్డల బంధమని తెలిపారు. 1969 మలిదశ ఉద్యమ సమయంలో కేసీఆర్ వయసు 15 ఏండ్లని, అప్పుడే జై తెలంగాణ అని నినదించిన నాయకుడని చెప్పారు. వేల గంటల మేధోమథనం తర్వాత కేసీఆర్ తెలంగాణ ఉద్యమానికి శ్రీకారం చుట్టారన్నారు. తెలంగాణ కోసం అన్ని పదవులు త్యాగం చేసిన నాయకుడని తెలిపారు. ప్రొఫెసర్ జయశంకర్ లాంటి ఎంతోమంది మేధావులు కేసీఆర్ వెంట నడిచారన్నారు. ఉద్యమ సమయంలో కేసీఆర్ను ఎన్నో రకాలుగా వేధించారని చెప్పారు. తెలంగాణ వచ్చిందంటే కేసీఆర్ మొండి పట్టుదలే కారణమని తెలిపారు.

# కులగణన కొరివితో తలగోక్కున్న కాంగ్రెస్

(మొదటి తరువాయి)

తొలగించి బీసీ జాబితా పంపితే కేంద్రాన్ని ఒప్పించే బాధ్యత మాదే అని బండి సంజయ్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఉంటుందో ఊడుతుందో.. తెలియదని, ఐఏఎస్ లను తప్పు చేయాలని ముఖ్యమంత్రే అంటారా అని బండి సంజయ్ అన్నారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్ర కేబినెట్ మంత్రుల్లో, కాంగ్రెస్ ఎమ్మెల్యేల మధ్య చీలిక వచ్చిందని, కొందరు మంత్రులు ప్రతి పనికి 15 శాతం కమిషన్ దండుకుంటున్నారన్నారు. కాంగ్రెస్ అంటేనే బాకీల సర్కార్.. మేధావులారా?. బాకీల సర్కార్ ను బండకేసి బాదండి.. 3 ఎమ్మెల్సీ స్థానాల్లో బీజేపీ గెలవబోతోందని ఆయన అన్నారు. అంతేకాకుండా..'ఇకపై ప్రధాన ప్రతిపక్ష పాత్ర పోషించేది బీజేపీనే.. ఓట్లు అడిగే బీజేపీకే ఉంది.. ఉద్యోగులు, నిరుద్యోగుల పక్షాన నిరంతరం కొట్లాడి జైలుకు వెళ్లింది బీజేపీ కార్యకర్తలే.. ఏనాడైనా టీచర్లు, నిరుద్యోగుల పక్షాన కాంగ్రెస్ కొట్లాడిందా అని అన్నారు. ..బీఆర్ఎస్ పనైపోయింది. అందుకే అభ్యర్థిని కూడా నిలబెట్టలేకపోయింది.. కాంగ్రెస్ తో కుమ్మక్కై బీజేపీని ఓడించాలని బీఆర్ఎస్ చూస్తోంది,.. క్రైస్తవుల్లో చాలా మంది ఎస్సీ సర్టిఫికెట్లు తీసుకుంటూ ఎస్సీలను మోసం చేస్తున్నారు.. ఇంత జరుగుతుంటే సంఘాలు ఎందుకు స్పందించడం లేదన్నారు. ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీకి కొమ్ముకాయడమే కుల సంఘాల పనా?.. మేధావులారా?. కాంగ్రెస్ ను ఓడించండి? బీజేపీని గెలిపించండి' అని బండి సంజయ్ అన్నారు.

# భారతీయ సంస్కృతికి ఆలయాలే నిదర్శనం

(మొదటి తరువాయి)

కేంద్రాలే కాదు.. అభివృద్ధికి సూచికలు అని వ్యాఖ్యానించారు. తిరుపతి వేదికగా 2వ ఇంటర్నేషనల్ టెంపుల్ కన్వెన్షన్ అండ్ ఎక్స్ పోను మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్, గోవా సీఎం ప్రమోద్ సావంత్‌తో కలిసి ప్రారంభించారు చంద్రబాబు.. మూడు రోజుల పాటుఈ టెంపుల్ కన్వెన్షన్ అండ్ ఎక్స్ పో కొనసాగనుంది..తిరుపతిలో ప్రారంభమైన అంతర్జాతీయ ఆలయ కన్వెన్షన్ అండ్ ఎక్స్ పో కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఆధ్యాత్మిక కేంద్రం తిరుపతికి వచ్చిన అందరికీ స్వాగతం పలుకుతూ.. ఈ ఎక్స్‌పోలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందన్నారు. కుంభమేళాలో 55 కోట్ల మంది భక్తులు పుణ్యస్నానాలు చేశారని చెబుతూ..ఇదొక మహత్తర ఘట్టమని అన్నారు. అంటే, దేవాలయాలు ఆధ్యాత్మిక కేంద్రాలే కాదు.. అభివృద్ధికి సూచికలు అని అభివర్ణించారు.. దేశాభివృద్ధిలో టెంపుల్ టూరిజం కీలక పాత్ర పోషిస్తోందన్నారు.. ఇవాళ ప్రతి ఇంట్లో ఒక ఏఐ నిపుణుడు తయారవుతున్నాడు. టెక్నాలజీ వినియోగంతో మనం మరింత ముందుకెళ్లాలి. ఆధ్యాత్మికవైపు అందరూ అడుగులు వేస్తున్నారు. ఎందరో భక్తులు రూ.కోట్ల విరాళాలు ఇస్తున్నారు. ఆ విరాళాలను పేదల శ్రేయస్సు కోసం ఖర్చు చేస్తున్నాం అని అన్నారు. కుటుంబ వ్యవస్థ మన దేశానికి అతిపెద్ద బలం. మన సంస్కృతి, వారసత్వ పరిరక్షణలో దేవాలయాలది ప్రధాన పాత్ర అన్నారు. దేవుడికి సేవచేయడం అన్నింటికంటే ఎంతో గొప్పది. తిరుమల బాలాజీ అంటే కోట్లాది మంది భక్తుల విశ్వాసం. నమ్మకం. ఏపీలోని దేవాలయాలకు వచ్చే భక్తులకు అన్ని వసతులు కల్పిస్తాం. తిరుమలలో 75శాతం పచ్చదనం ఉండేలా చూస్తున్నాం. ఏపీలోని దేవాలయాల సర్క్యూట్ ఏర్పాటు చేస్తున్నాం. దేవాలయాల్లో గ్రీన్ ఎనర్జీ వినియోగిస్తాం. దేవుడికి సేవచేయడం అన్నింటికన్నా గొప్ప కార్యక్రమం అని చంద్రబాబు అన్నారు. ఏపీలోని దేవాలయాల్లో అన్నదానం కార్యక్రమాన్ని ఎన్టీఆర్ ప్రారంభించారు. నిత్యం లక్షలాది మంది భక్తులు అన్నప్రసాదం తీసుకొంటున్నారు. ప్రపంచ ప్రజలంతా సుఖశాంతులతో ఉండాలని మనం కోరుకుంటాం అని చెప్పారు. దేశ విదేశాల్లో బాలాజీ ఆలయాలు పెరుగుతున్నాయి. ఇంకా పెరగాలి. దేశానికి సరైన సమయంలో సరైన నేత ప్రధానిగా ఉన్నారని మోడీ గురించి చెప్పారు. టెక్నాలజీ అందిపుచ్చుకోవడంలో మనం ముందున్నాం. దేశంలో యువత ఎక్కువగా ఉండటం మనకు మరో అదృష్టం. 2047 నాటికి మనం నంబర్. 1 లేదా 2కు చేరుకోవాలి. పి4 విధానంలో దేశంలో మౌలికవసతులు మరింత పెరగాలి. ఏపీలోని దేవాలయాల్లో మౌలిక వసతులు పెంచాం. ఏడు నెలల్లోపే దేవాలయాలకు రూ.134 కోట్లు ఖర్చు చేశామన్నారు.. అర్చకులకు జీతాలు ఇస్తున్నాం. వేద పాఠశాలలకు నిధులు కేటాయిస్తున్నాం. పెద్ద దేవాలయాలకు కమిటీలు వేసి వాటి ద్వారా నిర్వహిస్తున్నాంఅని చంద్రబాబు వివరించారు. కోట్లమంది భక్తులు విరాళాలు ఇస్తున్నారు.. వాటిని విద్య, వైద్యం సహా ఇతర సేవ కార్యక్రమాల కోసం ఖర్చు చేస్తున్నాం అని బాబు అన్నారు. అన్నదానం ఎన్టీఆర్ ప్రారంభిస్తే.. దానికి రెండువేల కోట్లు విరాళాలు రూపంలో వచ్చాయి.. ప్రాణాదానం ట్రస్ట్ కు 440 కోట్లు విరాళంగా వచ్చాయని వెల్లడించారు..దేశ, విదేశాలలో వెంకటేశ్వర స్వామి ఆలయాలు పెరుగుతున్నాయి.. ఇంకా పెరగాలని కోరుకుంటున్నానని అన్నారు.. మన సంస్కృతి , వారసత్వ పరిరక్షణకు దేవాలయాలది ప్రధాన పాత్ర అని పేర్కొన్నారు..మరోసారి ప్రధాని మోడీపై ప్రశంసలు కురిపించారు సీఎం చంద్రబాబు.. దేశానికి సరైనా సమయంలో సరైనా ప్రధానిగా నరేంద్ర మోడీ ఉన్నారని పేర్కొన్నారు.. రాష్ట్రంలో అత్యుత్తమ రాజధానిగా అమరావతి నిర్మాణం జరుగుతుందన్నారు. దేవుడి సేవ చేయడం.. అన్నిటికన్నా గొప్పది.. పక్కవాడికి మోసం ఈ జన్మలో కర్మఫలం అనుభవించాలి అంటూ వ్యాఖ్యానించారు. మన దేవాలయాల చరిత్ర ఎంతో పురాతనమైనదని మహారాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడణవీస్ అన్నారు. దక్షిణ భారత్‌లోని ఆలయాలు చూసి విదేశీయులు ఆశ్చర్యపోతున్నారు. వేల ఏళ్ల క్రితం ఇలాంటి ఆలయాలు ఎలా కట్టారని అడుగుతారు. దేవాలయాల ప్రాంగణాల్లో ఆనాడు విద్యార్థులకు బోధన జరిగేది. ఇవాళ 55 శాతం మంది పర్యాటకులు ధర్మ పర్యటన చేస్తున్నారు.

# రాహుల్ కులం పేరుతో బీజేపీ వ్యర్థ రాజకీయం

(మొదటి తరువాయి)

జరుగుతున్న అన్యాయాన్ని సరిదిద్ది న్యాయం చేయాలని రాహుల్ గాంధీ కులగణన కోసం డిమాండ్ చేస్తున్నారని తెలిపారు. సోమవారం మీడియాతో మాట్లాడుతూ..రాహుల్ గాంధీ దేశ వ్యాప్తంగా బీసీ కులగణన కోసం పట్టుబడుతున్నారన్నారు. కులగణన అంశాన్ని పక్కదారి పట్టించేందుకు రాహుల్ గాంధీని బీజేపీ నేతలు టార్గెట్ చేస్తున్నారని మండిపడ్డారు. త్యాగాల కుటుంబం నుంచి వచ్చిన రాహుల్ విజన్ ఉన్న నాయకుడని తెలిపారు. 30 సంవత్సరాలుగా ఎలాంటి మంత్రి పదవుల్లో లేకుండా దేశం కోసం పనిచేస్తున్నారని చెప్పుకొచ్చారు. అందుకే గ్రామ స్థాయి నుంచి ప్రధాని వరకు రాహుల్ గాంధీని టా÷-గ్గ÷ట్ చేస్తూ కించపరిచే ప్రయత్నాలు చేస్తున్నారని విమర్శించారు. విద్వేష, విధ్వంసమే బీజేపీ విధానమని వ్యాఖ్యలు చేశారు. ప్రేమ, శాంతి, సమానత్వం కోసం రాహుల్ గాంధీ పనిచేస్తున్నారని చెప్పారు. బీజేపీ విద్వేష విధ్వంసాలు కావాలో.. కాంగ్రెస్ శాంతి, సమానత్వం, అభివృద్ధి కావాలో ప్రజలు తేల్చుకోవాలన్నారు. కుల గణన అంశాన్ని డైవర్ట్ చేయడం కోసమే రాహుల్ మతంపై చర్చ చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పదేళ్లుగా దేశం కోసం, పేద ప్రజల సంక్షేమం కోసం బీజేపీ చేసింది ఏమీ లేదన్నారు. విభజన రాజకీయాలతో పదవులు పొందటం బీజేపీ నేతల నైజమని వ్యాఖ్యలు చేశారు. రాహుల్ పదవుల కోసం పాకులాడే మనిషి కాదన్నారు. త్యాగాల వారసత్వంతో సమాజ అభివృద్ధి కోసం, సమసమాజ లక్ష్యం కోసం రాహుల్ పోరాటం చేస్తున్నారని వెల్లడించారు. ఆదాని ఆస్తుల పెంపకం కోసం రాహుల్ పనిచేయటం లేదని తెలిపారు. అట్టడుగు వర్గాల అభ్యున్నతి, అంతరాలు లేని సమాజమే రాహుల్ గాంధీ లక్ష్యమని స్పష్టం చేశారు. బీజేపీ విద్వేష రాజకీయాలతో సమాజం వెనుకబాటుకు లోనవుతోంద న్నారు. తొలి ప్రధాని నెహ్రూ నుంచి మన్మోహన్ సింగ్ వరకు చేపట్టిన సంస్కరణలే ఈరోజు దేశాన్ని నిలబెడుతున్నాయని తెలిపారు. రాజ్యాంగ మీద ప్రమాణం చేసి కేంద్ర మంత్రి అయిన బండి సంజయ్ నిర్దేశ ప్రసంగాలు చేస్తూ రాజ్యాంగాన్ని అవమానిస్తున్నారన్నారు. అణగారిన వర్గాలు, పేద ప్రజలంటే బీజేపీకి పట్టదని.. ప్రజలంతా బీజేపీ నైజాన్ని గ్రహించాలని మంత్రి సీతక్క పేర్కొన్నారు.

# ఢీల్లీ లో భూకంపం

(మొదటి తరువాయి)

సంభవించాయి. దేశ రాజధాని ఢిల్లీలో స్వల్ప భూప్రంకపనలు వచ్చాయని నేషనల్ సెంటర్ ఫర్ సీస్మోలజీ ఎక్స్ వేదికగా తెలిపింది. భూకంప కేంద్రం లోతు కేవలం 5 కిలోమీటర్లు మాత్రమేనని స్పష్టం చేసింది. కొన్ని సెకన్ల పాటు మాత్రమే భూమి కంపించడంతో భయాందోళనలకు గురైన జనం ఇళ్లలోంచి బయటకు పరుగులు తీశారు. మంచం నుండి కిటికీ వరకు ప్రతిదీ కదలడంతో స్థానికులు భయాందోళనకు గురయ్యారు. దిల్లీ, నోయిడా, గురుగ్రామ్ ప్రాంతాల్లో కొన్ని సెకన్ల పాటు భూమి కంపించింది. రిక్టర్ స్కేల్‌పై దీని తీవ్రత 4.0గా నమోదైంది. ధౌలా కాన్‌లోని దుర్గాబాయ్ దేశ్‌ముఖ్ కాలేజీ సమీపంలో 5 కిలోమీటర్ల భూకంప కేంద్రం ఉన్నట్లు అధికారులు గుర్తించారు. ప్రకంపనలు సంభవించిన సమయంలో భారీ శబ్దం వినిపించడంతో ప్రజలు భయభ్రాంతులకు లోనయ్యారు. ఇళ్ల నుంచి బయటకు పరుగులు తీశారు. ఇప్పటివరకు ఎలాంటి ఆస్తి, ప్రాణనష్టం సంభవించలేదని అధికారులు తెలిపారు. ఢిల్లీలో సంభవించిన భూకంపంపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సోషల్ మీడియా ఎక్స్ వేదికగా స్పందించారు. మళ్లీ భూప్రకంపనలు వచ్చే అవకాశం ఉందని... అందరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఢిల్లీ పరిసర ప్రాంతాల్లో ప్రకంపనలు చోటుచేసుకున్నాయని, ప్రజలంతా జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు. భద్రతా చర్యలు పాటించాలని, పరిస్థితులను అధికారులు సునిశితంగా పరిశీలిస్తున్నారని ప్రధాని మోదీ సోషల్ మీడియాలో పోస్టు చేశారు. 'దిల్లీ, పరిసర ప్రాంతాల్లో ప్రకంపనలు చోటుచేసుకున్నాయి. ప్రజలంతా జాగ్రత్తగా ఉండాలి. భద్రతా చర్యలు పాటించాలి. మళ్లీ ప్రకంపనలు వచ్చే అవకాశం ఉన్నందున అప్రమత్తంగా ఉండాలి. పరిస్థితులను అధికారులు సునిశితంగా పరిశీలిస్తున్నారని ప్రధాని మోదీ వెల్లడించారు.

# ఇసుక అక్రమ రవాణాపై ఉక్కుపాదం

(మొదటి తరువాయి)

ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించి, ఈ సమస్యపై సమగ్రంగా చర్చించారు. అక్రమ ఇసుక రవాణాను పూర్తిగా అణచివేయాలని సంబంధిత శాఖల అధికారులను సీఎం ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్లకు ఉచితంగా ఇసుక సరఫరా అందించాలని ప్రభుత్వం నిర్ణయించిన విషయం తెలిసిందే. ఇందుకు తగినంత ఇసుక కావాంటే ముందుగా అక్రమార్కులపై కొరడా ఝుళిపించాలని సీఎం సూచించారు. ఇదిలా ఉండిగా ఇందిరమ్మ పథకం కింద లబ్దిదారులకు రూ. 5 లక్షలు అందించనున్నారు. వాళ్ల ఖర్చును తగ్గించేందుకు ఇసుకను ఉచితంగా అందించే బాధ్యతను ప్రభుత్వం తీసుకుంది. ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని విజయవంతంగా అమలు చేయడానికి అక్రమ రవాణా అడ్డుకట్ట తప్పనిసరి అని సీఎం పేర్కొన్నారు. అందుకే, అధికారులకు తక్షణ చర్యలు చేపట్టాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఇసుక అక్రమ రవాణాపై ఉక్కుపాదం మోపడంతోపాటు, ప్రభుత్వ పథకాలకు అవసరమైన ఇసుక సరఫరా నిరాటంకంగా కొనసాగేలా చర్యలు తీసుకోవాలని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

# కుల సంఘాలకు హైకోర్టు షాక్

(మొదటి తరువాయి)

ఎలాంటి నిర్మాణాలు చేపట్టరాదని హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. ఒకవేళ ఇప్పటికే నిర్మాణాలు చేపట్టి ఉన్నట్లయితే అవి తుది తీర్పునకు లోబడి ఉంటాయని గతంలోనే ఉత్తర్వులున్నాయనీ.. వీటితోపాటు ఇకపై ఎలాంటి నిర్మాణాలు, చేపట్టరాదని వెలమ, కమ్మ, విశ్వబలిజ కాపు సంఘాలకు ఆదేశాలు జారీ చేసింది. రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి మండలం ఖానామెట్‌లో కమ్మ, వెలమ సంఘాల కమ్యూనిటీ భవనాలకు ఐదెకరాలు, విశ్వ బలిజ కాపు సంఘం కమ్యూనిటీ భవనానికి ఆరెకరాలకు పైగా భూమిని కేటాయిస్తూ ప్రభుత్వం వేర్వేరు జీవోలు జారీ చేసింది. ఈ జీవోలపై రిటైర్డ్ ప్రొఫెసర్ వినాయక్ రెడ్డి, న్యాయవాది సుంకర నరేష్ వేర్వేరుగా ప్రజాప్రయోజన వ్యాజ్యాలు దాఖలు చేశారు. దీనిపై తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సుజయ్ పాల్, జస్టిస్ రేణుక యారాలతో కూడిన ధర్మాసనం విచారణ చేపట్టింది. పిటిషనర్ తరపు న్యాయవాది వాదనలు వినిపిస్తూ ప్రభుత్వం కుల సంఘాలకు నామమాత్రపు ధరకే భూమిని కేటాయించిందన్నారు. ఇందులో నిర్మాణాలు జరగకుండా మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వాలని, ఆ జీవోలను కొట్టివేయాలని కోరారు. వాదనలను విన్న ధర్మాసనం ప్రభుత్వ వివరణ కోరుతూ విచారణను మార్చి 7కు వాయిదా వేసింది.

# భారతీయ సంస్కృతికి ఆలయాలే నిదర్శనం

(మొదటి తరువాయి)

వచ్చినా సిఎం అభ్యర్థిని ఎంపికచేయడంలో బిజెపి మల్లగుల్లాలు పడుతోంది. సోమవారం ఢిల్లీ నూతన ముఖ్యమంత్రి ఎవరనే విషయానికి తెరపడుతుందని అంతా భావించారు. కాగా, ఢిల్లీ పార్టీ కార్యాలయంలో మధ్యాహ్నం 3 గంటలకు జరగాల్సిన సమావేశం వాయిదా పడింది. దీంతో నూతన సీఎంపై ఉత్కంఠ కొనసాగుతున్న వేళ మరో రెండు రోజుల్లో స్పష్టత వచ్చే అవకాశం కనిపిస్తోంది. ఫిబ్రవరి 19న జరిగే సమావేశంలో బీజేఎల్పీ నేతను ఎన్నుకోనున్నారు. ఈ సమావేశంలో నూతనంగా ఎన్నికైన 48 మంది బీజేపీ ఎమ్మెల్యేలు పాల్గొననున్నారు. అలాగే కమలం పార్టీ ఎంపీలు సైతం హాజరుకానున్నారు. బీజేఎల్పీ నేత ఎన్నిక తర్వాత ఎమ్మెల్యేలు లెఫ్టినెంట్ గవర్నర్‌ను కలవనున్నారు. ఇప్పటికే ఢిల్లీ ముఖ్యమంత్రి ప్రమాణస్వీకారం కోర్డినేటర్లుగా వినోద్ తావ్డే, తరుణ్ చుగ్‌లను బీజేపీ అధిష్ఠానం నియమించింది. మరోవైపు ఫిబ్రవరి 20న ముఖ్యమంత్రి, మంత్రివర్గ ప్రమాణ స్వీకారానికి తేదీ సైతం ఖరారు చేసింది. కాగా, ఢిల్లీ ముఖ్యమంత్రి రేసులో పర్వేష్ వర్మ(న్యూ ఢిల్లీ), రేఖా గుప్తా (షాలిమార్ బాగ్), విజేందర్ గుప్తా (రోహిణి), సతీష్ ఉపాధ్యాయ్ (మాల్వియా నగర్), ఆశిష్ సూద్ (జనక్‌పురి), పవన్ శర్మ (ఉత్తమ్ నగర్), అజయ్ మహావార్ (ఘోండా) ఉన్నారు. ఏడాది ఫిబ్రవరి 5న జరిగిన ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ విజయకేతనం ఎగరవేసిన సంగతి తెలిసిందే. దాదాపు 27 ఏళ్ల తర్వాత కమలం పార్టీ అక్కడ అధికారంలోకి రానుంది. మొత్తం 70 అసెంబ్లీ స్థానాల్లో 48 స్థానాలను బీజేపీ కైవలం చేసుకుంది. ఆమ్ ఆద్మీ పార్టీ కేవలం 22 స్థానాలకే పరిమితమైంది. ఆ పార్టీ చీఫ్ అరవింద్ కేజ్రీవాల్‌తోపాటు పలువురు కీలక నేతలు ఓటమి పాలయ్యారు. కాగా, ప్రస్తుతం ఢిల్లీ సీఎం ఎవరనే విషయం ఉత్కంఠ కొనసాగుతోంది

# విద్యార్థులకు ప్లేట్లు పంపిణీ

గాదెగొని సదయ్య జ్ఞాపకార్థం అందజేసిన
వారి కుమారుడు రాజు




**చెన్నారావుపేట, ఫిబ్రవరి 17, (తరంగాలు):**
చెన్నారావుపేట ప్రాథమిక పాఠశాల పాపయ్యపేట విద్యార్థులకు గాదెగొని సదయ్య జ్ఞాపకార్థంగా వారి కుటుంబ కుమారుడు భోజనం చేయుటకు విద్యార్థులకు ప్లేట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు పత్తి నరసింహారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు వాళ్ళ తండ్రి పేరుమీద ప్లేట్లు ఉచితంగా పంపిణీ చేయడం అభినందనీయం అని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు కుమారస్వామి, శాంతా మేరీ, తదితరులు పాల్గొన్నారు.

## చెన్నారావుపేటలో ఘనంగా
# కేసీఆర్ జన్మదిన వేడుకలు



**చెన్నారావుపేట, ఫిబ్రవరి 17, తరంగాలు :**
బీఆర్ఎస్ పార్టీ అధినేత, తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలు చెన్నారావుపేట మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. సోమవారం కెసిఆర్ జన్మదినాన్ని పురస్కరించుకొని, బీఆర్ఎస్ పార్టీ మండల నాయకుల ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి కేసీఆర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ప్రజలకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల సీనియర్ నాయకులు బాల్నే వెంకన్న, మాజీ జెడ్పిటిసి బానోత్ పత్తి నాయక్, క్లస్టర్ ఇంచార్జ్ కంది కృష్ణ చైతన్య, మాజీ కో ఆప్షన్ మెంబర్ రఫీ, మండల కో ఆప్షన్ మెంబర్ గఫర్, మాజీసర్పంచ్లు కుందేమల్లయ్య ,అనుములకుమారస్వామి, పాక్స్ మురహరి రవి, నమిడ్ల సురేష్, గ్రామ పార్టీ అధ్యక్షులు సాంబయ్య, జున్నుతుల మహేందర్ రెడ్డి, జయరాం, కుసుమ నరేందర్, నర్మెట్ట సాంబయ్య, సాదునర్సింగరావ, మునుకుల సాంబయ్య, మూడు రమేష్, బోడ మురళి నాయక్, బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు, ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన దంపతులను
## ఆశీర్వదించిన భూక్య గోపాల్ నాయక్



**చెన్నారావుపేట, ఫిబ్రవరి 17, (తరంగాలు):**
నూతన దంపతులను కాంగ్రెస్ మండల అధ్యక్షుడు భూక్య గోపాల్ నాయక్ ఆశీర్వదించారు చెన్నారావుపేట మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ నాయకులు చింతకాయల లక్ష్మీ నారాయణ-సరోజన దంపతుల కుమారుడు వినయ్-స్నేహ ల వివాహ రిసెప్షన్ వేడుకకు కాంగ్రెస్ మండల అధ్యక్షుడు భూక్య గోపాల్ నాయక్ హాజరై కాంగ్రెస్ నాయకుల తో కలిసి నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు నన్నెబొయిన రమేష్ యాదవ్, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు నర్సయ్య గౌడ్, కొల విజయ్, మారెల్లి కుమారస్వామి, ఎస్టీ సెల్ మండల ఉపాధ్యక్షుడు గుగులోత్ నాని, బోడ బాలు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేటు పాఠశాలల డ్రైవర్
## అసోసియేషన్ మండల అధ్యక్షునిగా రవీందర్

**గణపురం, ఫిబ్రవరి 17 (తరంగాలు):**



మండలంలోని ప్రైవేట్ పాఠశాలల డ్రైవర్స్ యూనియన్ మండల అధ్యక్షునిగా పూదరి రవీందర్ గౌడ్ సోమవారం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షునిగా సురేష్, సెక్రటరీగా దేవేందర్, కోశాధికారిగా డి దేవేందర్ కార్యవర్గ సభ్యులు డి అజయ్, శివాజీ, సురేష్, సంపత్, పాషా, అనిల్, ప్రశాంత్, డి తిరుపతి, కుమార్, రాజేందర్ ఎన్నిక కాగ మండల అధ్యక్ష పదవికి సహకరించిన ప్రైవేట్ స్కూల్ బస్సు మండల అసోసియేషన్ సభ్యులకు రవీందర్ ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.

## ఇంటర్మీడియట్ పరీక్షల
# నిర్వహిణకు పకడ్బందీ ఏర్పాట్లు





-మార్చి 5 నుండి 26 పరీక్షా కేంద్రాల్లో వార్షిక పరీక్షలు
-విద్యార్థులు ఒక గంట ముందుగా పరీక్ష కేంద్రానికి చేరుకోవాలి
-విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పరీక్షలు రాసేలా ఏర్పాట్లు చేయాలి
-విద్యార్థులకు ఏమైనా సందేహాలుంటే టోల్ ఫ్రీ నెం. 9240205555 ను సద్వినియోగం చేసుకోవాలి
-వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా



**వరంగల్ ప్రతినిధి ,17 ఫిబ్రవరి, తరంగాలు:**
జిల్లాలో ఇంటర్మీడియట్ పరీక్షలు నిర్వహించడానికి పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. మార్చి 5వ తేదీ నుండి జరిగే ఇంటర్ పరీక్షల నిర్వహణపై సోమవారం సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణితో కలెక్టర్ కలసి ఆయా శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జనరల్, వొకేషనల్ ఇంటర్ పరీక్షలు మార్చి 5 నుంచి 25 వరకు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు జరుగుతాయన్నారు. జిల్లా వ్యాప్తంగా 26 పరీక్షా కేంద్రాల్లో ప్రథమ సంవత్సరం జనరల్ 4967, ఒకేషనల్ 848 మొత్తం 5815 విద్యార్థులు, ద్వితీయ సంవత్సరం జనరల్ 5739, ఒకేషనల్ 767 మంది మొత్తం 6506 విద్యార్థులు పరీక్షలు రాయనున్నారని తెలిపారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పరీక్షలు రాసేలా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. విద్యార్థులు ఒక గంట ముందుగా పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని సూచించారు. సెంటర్లలో మాస్ కాపీయింగ్, అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తగు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పరీక్షల సమయంలో విద్యార్థులు ఒత్తిడికి లోనుకాకుండా తల్లిదండ్రులు, ఉపాధ్యాయలు వారికి ధైర్యం చెప్పాలని అన్నారు. విద్యార్థులకు ఏమైనా సందేహాలుంటే టోల్ ఫ్రీ నెం. 9240205555 నెంబరును సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. వార్షిక పరీక్షలకు గాను అన్ని పరీక్షా కేంద్రాల్లోని గదుల్లో డ్యుయల్ డెస్కులు, గాలి, నీరు, విద్యుత్, ఫ్యాన్లు, నీటి వసతి మరియు సీసీ కెమెరాలు తప్పనిసరిగా ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. పరీక్ష నిర్వహణ అనంతరం సమాధాన పత్రాలను సరిగా సీల్‌చేసి పోస్టల్ ద్వారా తరలించే ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలని అన్నారు. పరీక్ష కేంద్రాలకు విద్యార్థులు సరైన సమయంలో చేరుకునే విధంగా బస్సులు నడపాలని ఆర్టీసీ అధికారులను కలెక్టర్ సూచించారు. పరీక్ష కేంద్రాల్లో నిరంతారాయ విద్యుత్తు సరఫరా, బిఎస్ ఎన్ ఏల్ ఇంటర్నెట్, వైద్య ఫస్ట్ ఎయిడ్ శిబిరం, ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో డి ఆర్ ఓ విజయలక్ష్మి, జిల్లా ఇంటర్మీడియట్ ఆధికారి శ్రీధర్ సుమన్, డిఆర్డీఓ కౌసల్యాదేవి, జెడ్పి సీఈఓ రామిరెడ్డి, డీఎంహెచ్‌వో డాక్టర్ సాంబశివరావు, విద్యుత్తు, ఆర్టీసీ, పోలీసు, పోస్టల్, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అర్జీలను సత్వరమే పరిష్కరించాలి





-వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా

**వరంగల్ ప్రతినిధి ,17 ఫిబ్రవరి, తరంగాలు**
అర్జీదారుల సమస్యలపై ప్రత్యేక చొరవ చూపి అధికారులు సత్వరమే పరిష్కరించాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుంచి తమ సమస్యలు విన్నవించుకోవడానికి వచ్చిన అర్జీదారుల నుంచి కలెక్టర్ స్వయంగా దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. గ్రీవెన్స్ దరఖాస్తులను పరిషరించడంలో వివిధ శాఖల అధికారులు బాధ్యతాయుతంగా పని చేయాలన్నారు. ప్రజావాణి లో మొత్తం 86 దరకాస్తులు రాగా అందులో రెవెన్యూశాఖ కు సంభధించినవి 33, వ్యయసాయశాఖ 7, డిఆర్డీఓ, జిడబ్ల్యూ ఎంసీ, ఎంజిఎం 5 చొప్పున, సంబంధిత శాఖల నుండి మిగిలిన వినతులు స్వీకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డి ఆర్ ఓ విజయలక్ష్మి, డిఆర్డీఓ కౌసల్యాదేవి, జెడ్పి సీఈఓ రామిరెడ్డి, ఆర్డీఓ లు సత్యపాల్ రెడ్డి, ఉమారాణి, అన్ని శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కులగణనకు సహకరించకుండా బురదజల్లే ప్రయత్నాలు


-కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్ మండల అధ్యక్షులు చిట్ల సంపత్



**కేసముద్రం, ఫిబ్రవరి 17, (తరంగాలు)**
తెలంగాణ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం కులగణన చేసి రాజకీయ, విద్య, ఉద్యోగ వివిధ రంగాలలో 42 శాతం అవకాశాలు చట్టసభలలో ఉండాలన్న చిత్తశుద్ధితో మన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కులగణనకు అంకురార్పణ చేసి చట్టసభలో ప్రవేశపెట్టడం జరిగిందని కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్ మండల అధ్యక్షులు అన్నారు. సోమవారం కేసముద్రంలో సమావేశమై మాట్లాడుతూ ఇప్పటికీ కొంతమంది ప్రభుత్వంపై బురద చల్లే విధంగా మాట్లాడుతూ వారు ఈ కుల గణనకు సహకరించకపోవడం సోచనీయం అన్నారు. ఇప్పటికైనా 3.01 శాతము మిగిలిన వివిధ కులాల వారు ప్రభుత్వం కల్పించిన అవకాశాన్ని ఈనెల 18 నుండి 28 వరకు మిగిలిన వారు కుల గణనలో అన్ని బీసీ కులాల వారు పార్టీలకతీతంగా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ప్రభుత్వం కల్పించిన అవకాశాన్ని వినియోగించుకోవాలని కేసముద్రం మండల కాంగ్రెస్ పార్టీ ఓబిసి సెల్ మండల అధ్యక్షులు చిట్లసంపత్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు గొల్లపల్లి మహేందర్ గౌడ్, బీసీ నాయకులు ముదిగిరి సాంబయ్య, తరాల వీరేష్, సామల నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

తరంగాలు Tharangalu Daily News Paper RNI . TELTEL / 2022 / 83463

# రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ ఉపాధ్యాయులకు పెండింగ్ డి ఏ లతోపాటు 51% తో పిఆర్సి ని తక్షణమే ప్రకటించాలి .



-మెడికల్,జిపిఎఫ్ నగదు ఉపసంహరణ బిల్లులను తక్షణమే చెల్లించాలి .
-సిపిఎస్ ను రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలి
-నగదు రహిత వైద్య సేవలను అందించాలి
-టిపిటిఎఫ్ కేసముద్రం మండల శాఖ అధ్యక్షులు గుండు సురేందర్ డిమాండ్.



ప్రధాన కార్యదర్శి నరసింహ రాజు



TPTF మండల శాఖ అధ్యక్షులు గుండు సురేందర్

**కేసముద్రం, ఫిబ్రవరి 17, (తరంగాలు)** ఆదివారం సాయంత్రం తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ కేసముద్రం మండల శాఖ గూగుల్ మీట్ వర్చువల్ సమావేశాన్ని మండల శాఖ అధ్యక్షులు గుండు సురేందర్ అధ్యక్షతన నిర్వహించారు .ఈ సందర్భంగా అధ్యక్షులు సురేందర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ ఉపాధ్యాయులకు ఇవ్వాల్సిన నాలుగు డీఏలు ఇంకా పెండింగ్ లోనే ఉన్నాయని, వాటిని సత్వరమే చెల్లించాలని కోరారు. పెరిగే ధరల సూచీ కనుగుణంగానే ఐదు సంవత్సరాలకు ఒకసారి పిఆర్సి ఇస్తారని ,కానీ జూలై 2023 నుంచి అమలు కావాల్సిన పిఆర్సి ఇంకా ప్రకటించకుండా ఆలస్యం చేస్తున్నందున ఉద్యోగ, ఉపాధ్యాయ వర్గాలు ఆర్థికంగా నష్టపోతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పెరిగిన ధరల సూచికకనుగుణంగా 51% ఫిట్మెంట్ తో తక్షణమే పిఆర్సి ప్రకటించి వీరికి ఆర్థిక సాంత్వన చేకూర్చాలని విన్నవించారు. సుమారు 30 సంవత్సరాలు ఉద్యోగ జీవితంలో విద్యార్థులకు సేవలందించి వారి బంగారు భవితకు బాటలు వేసిన ఉపాధ్యాయుల జీవితం పదవీ విరమణ తర్వాత పెన్షన్ లేని కారణంగా అగమ్యగోచరంగా మారుతుందని, కావున తక్షణమే సిపిఎస్ ను రద్దు చేస్తూ పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించి ఎన్నికల్లో ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు అన్ని ఆసుపత్రులలో నగదు రహిత వైద్య సేవలకు అవకాశం లేనందున సమయానికి డబ్బు అందక ఎన్నో ఇబ్బందులకు గురవుతున్నారని , కావున తక్షణమే నగదు రహిత వైద్య సేవలను కొనసాగించేలా హెల్త్ కార్డులు మంజూరు చేయాలని కోరారు.ఉద్యోగ ఉపాధ్యాయులు ప్రభుత్వంలో భాగమే కాబట్టి వారి సంక్షేమం చూసుకోవాల్సిన ప్రధాన బాధ్యత కూడా ప్రభుత్వానిదేనని గుర్తు చేశారు .ఈ వర్చువల్ సమావేశంలో మండల శాఖ ప్రధాన కార్యదర్శి నరసింహ రాజు, కార్యదర్శి కోడం శ్రీనివాస్, జిల్లా శాఖ ఉపాధ్యక్షులు చీకటి వెంకట్రాం నర్సయ్య, జిల్లా కౌన్సిలర్ ముదిగిరి సదయ్య,సీనియర్ నాయకులు బందెల రాజు ,గనే యాదగిరి , ఉపాధ్యక్షులు కొమ్ము రాజేందర్ ,శ్రీనివాస్ చందర్ , పొదిల రామారావు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కెసిఆర్ జన్మదిన వేడుకలు



**జఫర్గడ్ ప్రతినిధి, ఫిబ్రవరి 17,(తరంగాలు ):** పోరాటాల గడ్డపై ఉద్యమించిన వీర పుత్రుడు స్వరాష్ట్రం కోసం అలుపెరుగని పోరాటం చేసిన ఉద్యమ వీరుడు బంగారు తెలంగాణ స్థాపికులు, తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు జన్మదిన వేడుకలు గ్రామ శాఖ అధ్యక్షులు శ్రీధర్, రాజు ఆధ్వర్యంలోని కేసీఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. అలాగే వృద్ధులకు పేదలకు పంపిణీ చేసినారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా కో ఆప్షన్ మెంబర్ ఎండి నజీర్. రైతు కోఆర్డినేటర్ కడారి శంకర్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు , మండల నాయకులు ప్రజాప్రతినిధులు గ్రామ నాయకులు కెసిఆర్ అభిమానులు కార్యకర్తలు అధిక సంఖ్యలోని పాల్గొన్నారు భాష బోయిన అనిల్, అన్న బోయిన సంపత్, అన్నబోయిన శ్యామ్, మాడ రాజ సంతోష్, భాష బోయిన నరేష్, భువనగిరి నాగరాజ్, నలబోయిన రమేష్, పిట్ట నరసయ్య, బైరి సత్యనారాయణ, కుంటాల యాకనాథం, సముద్రాల స్వామి, సముద్రాల నరసయ్య, నల్ల తీగల రాజు, నల్ల తీగల నర్సింగం, తదితరులు సోషల్ మీడియా ఇన్చార్జి కాట కృష్ణ పాల్గొన్నారు.

# స్వామి వారి ఆశీస్సులతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలి









-ఆలయాల ప్రతిష్టాపనతో గ్రామాల్లో ప్రశాంత వాతావరణం
-భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు
-చెల్పూర్ లో కన్నుల పండుగగా ప్రతిష్టాపన మహోత్సవం
-వేద పండితుల మంత్రోచ్ఛారణతో మార్మోగిన గ్రామం
-భారీగా తరలివచ్చిన భక్తులు

**గణపురం , ఫిబ్రవరి 17(తరంగాలు):** స్వామి వారి ఆశీస్సులతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. గత నాలుగు రోజులుగా చెల్పూర్ గ్రామంలో కనుల పండువగా శ్రీ సీతారామ ఆంజనేయ వేణుగోపాలస్వామి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం కొనసాగుతుంది. సోమవారం జరిగిన ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమానికి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు హాజరయ్యారు ఈ సందర్భంగా వేద పండితులు ఎమ్మెల్యే గండ్రకు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆలయంలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీ సీతారామ ఆంజనేయ వేణుగోపాలస్వామి, పోచమ్మ, పెద్దమ్మ తల్లుల ఆశీస్సులతో ప్రజలంతా సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు ప్రజలందరూ సమిష్టిగా ఆలయాన్ని నిర్మించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు ఆలయాల నిర్మాణం ప్రతిష్టాపన కార్యక్రమంతో గ్రామంలో ప్రశాంత వాతావరణ ఉంటుందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే అన్నారు. ప్రతిష్టాపన మహోత్సవం సందర్భంగా వేద పండితుల మంత్రొచ్చారణతో గ్రామం మారుమోగిపోగా పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

# శాంతి సామరస్యాని పెంచే రంజాన్ మాసం

-జమాతే ఇస్లామి హింద్ కేంద్ర సభ్యులు మౌలానా హమీద్ ముహమ్మద్ ఖాన్





**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో ఫిబ్రవరి 17(తరంగాలు):** మనందరి సృష్టి కర్త అయిన దేవుడు ఒక్కడే అని పుట్టిన ప్రతి జీవికి మరణం తథ్యం అని ఈ చావు పుట్టుకల నడుమ జీవిత మర్మాన్ని వివరించి సరిఅయిన ఋజుమార్గం చూపే ఖురాన్ అవతరణ రంజాన్ మాసంలో జరిగిందని జమాతే ఇస్లామి హింద్ కేంద్ర సభ్యులు మౌలానా హమీద్ ముహమ్మద్ ఖాన్ అన్నారు. పవిత్ర రంజాన్ రాక సందర్భంగా జమాతే ఇస్లామి హింద్ రుద్రంపూర్ రామవరం శాఖ ఆధ్వర్యంలో సోమవారం రామవరం జమా మస్జీద్ లో జరిగిన "ఇస్తేఖ్ బాల్- ఏ - రంజాన్" మాసానికి స్వాగతం" అన్న అంశంపై జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సకల చెడులకు దూరంగా ఉంటూ, ఖురాన్ చూపిన మార్గంలో నడిచి మరణానంతరం శాశ్వత స్వర్గం పొందేందుకు ఉపవాసాలు తప్పని సరి చేయబడ్డాయి అని అన్నారు. ఉపవాసాల ద్వారా ఆకలి అంటే ఏమిటో ఆచరణతో తెలుసుకుని పేదవారిని ఆదుకునే గుణం అలవడుతుందన్నారు.ముఫ్తీ మౌలానా ఇస్మాయిల్ మాట్లాడుతూ రాబోయే రంజాన్ సమాజంలో శాంతి సౌభ్రాతృత్వం పెంచి మానవులంతా కలిసి మెలిసి జీవించేలా పై వాడు దీవించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు ఫారూఖ్ యజ్దాని, షేఖ్ అబ్దుల్ బాసిత్, మస్జీద్ అధ్యక్షుడు అబ్దుల్ సత్తార్, బాబా భాయ్, షరీఫ్, హాఫజుద్దీన్, ఖమర్, జాకీర్, ఆలం, షమీం, జిల్లా అధ్యక్షురాలు పర్వీన్, నస్రా, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# విజయవాడ దుర్గమ్మను దర్శించుకున్న ఈరసరపు



**ఆలేరు ఆర్సీ, ఫిబ్రవరి 17(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఈరసరపు యాదగిరి గౌడ్-శోభ దంపతుల పెళ్లిరోజు సందర్భంగా విజయవాడ కనకదుర్గమ్మ అమ్మవారిని సోమవారం కుటుంబ సమేతంగా వారు దర్శించుకున్నారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి ఆశీస్సులు తీసుకున్నారు. యాదగిరి గౌడ్ పెళ్లిరోజును పురస్కరించుకుని నాయకులు, ఆయన అభిమానులు శుభాకాంక్షలు చెప్పారు.

# పద్మశాలి భవనానికి ఫర్నిచర్ అందించిన పారిశ్రామిక వేత్త తొర్ర విష్ణు

**ఆలేరు ఆర్సీ, ఫిబ్రవరి 17(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రానికి చెందిన ప్రముఖ పారిశ్రామికవేత్త తొర్రవిష్ణు నూతనంగా నిర్మించబడ్డ పద్మశాలి సంఘ భవనంలో కార్యక్రమాలు నిర్వహించుకోవడం కోసం ఫర్నిచర్( టేబుల్స్ కుర్చీ ఇతర సామాగ్రి) కావాలని అడగగానే వెంటనే స్పందించి సుమారు 20,000 విలువైన ఫర్నిచర్ ఇప్పిస్తా అని మొదటి విడతలో భాగంగా 6000 రూపాయల విలువైన కుర్చీలను సోమవారం రోజు అందజేయడం జరిగింది. మిగతా ఫర్నిచర్ (టేబుల్స్ ఇతరత్రా సామాగ్రి)అతి త్వరలో అందజేస్తానని చెప్పడం జరిగింది . ఆత్మకూరు పద్మశాలి సంఘం తరఫున వారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని పద్మశాలి సంఘం సభ్యులు అన్నారు.



## విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ




**కేసముద్రం, ఫిబ్రవరి 17, (తరంగాలు)**
అమీనాపురం గ్రామంలో లిటిల్ సిటిజన్ అప్పర్ ప్రైమర్ స్కూల్ పాఠశాల నందు సోమవారం నాడు స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు .పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆర్. శకుంతల దేవి, మాట్లాడుతూ అన్ని రకాల వృత్తులను తయారు చేసే గొప్ప వృత్తి ఉపాధ్యాయ వృత్తి ఇలాంటి వృత్తిలో పనిచేయడం గర్వంగా ఉందని తెలిపారు. అలాగే విద్యార్థులు ఉపాధ్యాయులుగా ఉద్యోగం సంపాదించి విద్యారంగంలో ఉన్నత స్థాయికి చేరాలని చదువు నేర్పిన ఉపాధ్యాయులకు తల్లిదండ్రులకు,ఊరికి ప్రాంతానికి మంచి పేరు తీసుకురావాలని అన్నారు. స్వయం పరిపాలన దినోత్సవం సందర్భంగా విద్యార్థులు ప్రధాన ఉపాధ్యాయులుగా కే. వర్షిని,కరస్పాండెంట్ గా పి. రేవంత్,ఎంఈఓ గా ఉత్తేజ్ వర్ష్,డీఈవోగా ఎస్.ఆదిత్య వ్యవహరించారు .మరియు ఉపాధ్యాయులుగా బి.సాకేతర్ష,సుప్రియ,అప్సకాయితాన్,నితిక్ష,బి అరుణ్ చంద్ర, ఎస్ అభినందన్,సత్యసాయి,ఆర్ రిత్విక్, ఎస్ పూజ, బి యశ్వంత్,బి.మోక్ష ,బి.నందిని, బి.నవ్య శ్రీ వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు మరియు పాఠశాల బృందం పాల్గొన్నారు.

## కెసిఆర్ జన్మదిన సందర్భంగా కోటగుళ్ల గణపేశ్వరునికి ప్రత్యేక పూజలు



**గణపురం ఫిబ్రవరి 17 (తరంగాలు):**
తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి బి ఆర్ ఎస్ అధినేత కెసిఆర్ జన్మదినం సందర్భంగా సోమవారం గణపురం మండల కేంద్రంలోని శ్రీ భవాని సహిత గణప్పేశ్వరాలయం కోటగుళ్ళలో భూపాలపల్లి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పోలుసాని లక్ష్మీనరసింహారావు ఆధ్వర్యంలో అభిషేకం నిర్వహించి కెసిఆర్ పేరున అర్చన పూజా కార్యక్రమాలు నిర్వహించారు. స్వామి వారి ఆశీస్సులతో ఆయురారోగ్యంతో నిండు నూరేళ్లు ఉండాలని గణపేశ్వరుడిని వేడుకున్నారు, మళ్ళీ తెలంగాణ ముఖ్యమంత్రి రావాలని ఆయన వెంట జిల్లా యూత్ నాయకులు గాజర్ల చింటూ గౌడ్, మార్క సాయి గౌడ్, సాయిరాం తదితరులు ఉన్నారు.

## సంతోష్ రావు చిత్రపటానికి నెక్కొండ బీఆర్ఎస్ నాయకుల నివాళి



**నెక్కొండ, ఫిబ్రవరి 17, ( తరంగాలు):**
నెక్కొండ మండలం రెడ్లవాడ గ్రామానికి చెందిన దగ్గు సంతోష్ రావు, మృతిచెందగా సోమవారం వారి స్వగృహంలో దశదిన కార్యక్రమం నిర్వహించారు.నెక్కొండ మండల బీఆర్ఎస్ నాయకులు దగ్గు సంతోష్ రావు చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ కార్యక్రమంలో నెక్కొండ పిఎసిఎస్ చైర్మన్ మారం రాము,అడ్వకేట్ కొమ్ము రమేష్ యాదవ్, నెక్కొండ పట్టణ బిఆర్ఎస్ అధ్యక్షులు, కొనిజేటి బిక్షపతి, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఈదునూరి యాకయ్య, మాజీ సర్పంచ్ అన్నమనేని సంతోష్,దగ్గు గాంధీ రావు,మేకల వెంకటనారాయణ, నెక్కొండ మండల సోషల్ మీడియా ఇన్చార్జ్ మాతంగి రాజు, గురుకులాల రాష్ట్ర సలహాదారులు గడ్డం రమేష్, చౌటపెల్లి అయిలయ్య, తదితరులు పాల్గొన్నారు.

## కేసీఆర్ 71వ జన్మదినం సందర్భంగా మొక్కనాటిన బిఆర్ఎస్వీ నాయకులు



**ఆలేరు ఆర్సీ, ఫిబ్రవరి 17(తరంగాలు):**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు ఎం మండలం కురెళ్ళ గ్రామానికి చెందిన కెసిఆర్ వీరాభిమాని బిఆర్ఎస్వీ మండల నాయకుడు కురెళ్ల మణి కుమార్ తెలంగాణ సాధకుడు తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు 71వ పుట్టినరోజు సందర్భంగా మొక్కలు నాటి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మహిళా మణులు పాల్గొని మొక్కలకు నీరు అందించారు.

# బ్యాంకుల ద్వారా ప్రజలు ఆర్థికంగా బలోపేతం కావాలి

**-జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**
**-మహిళలు బ్యాంకింగ్ లావాదేవీలు,వడ్డీ రేటు,ఈఎంఐ లపై అవగాహన పెంచుకోవాలి**
**-యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ముస్తఫా నగర్ బ్రాంచ్ ను ప్రారంభించిన జిల్లా కలెక్టర్**






**ఖమ్మం జిల్లా బ్యూరో/ఫిబ్రవరి 17 (తరంగాలు) ఖమ్మం :**
బ్యాంకుల ద్వారా ప్రజలు ఆర్థికంగా బలోపేతం కావాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.సోమవారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ముస్తఫానగర్ యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచ్ ను ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ...ప్రభుత్వ రంగ బ్యాంకు నూతన బ్రాంచ్ మన ప్రాంతంలో ఏర్పాటు చేయడం సంతోషకరమైన అంశమని అన్నారు.దీ సమాజంలో ధరలు పెరుగుతున్నాయని,పెరుగుతున్న ధరల ప్రకారం బ్యాంకులలో డబ్బులు జమ చేసినప్పుడు విలువ తగ్గకుండా వడ్డీ అందుతుందని అన్నారు.నూతన వ్యాపారాలు ప్రారంభించడం,పై చదువులు చదవడం,ఇంటి నిర్మాణాలకు బ్యాంకులు రుణాలు అందించడం ద్వారా మన అభివృద్ధికి దోహదపడతాయని కలెక్టర్ తెలిపారు.ఆరు నెలల పాటు తాను కూడా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్యాంకులో పనిచేయడం జరిగిందని కలెక్టర్ గుర్తు చేశారు.సామాన్య ప్రజల కోసం ప్రభుత్వ రంగ బ్యాంకులు పని చేస్తాయని అన్నారు.వీధి వ్యాపారులు,స్వశక్తి మహిళా సంఘాల సభ్యులు,చిన్న,సన్న కారు రైతులకు రుణాలు అందించడం ద్వారా వారి జీవితాలలో మార్పు తీసుకుని వస్తాయని అన్నారు.బ్యాంకు మేనేజర్ గదిలోకి ప్రతి కస్టమర్ కు అనుమతి ఉండాలని, పేదలను కష్టాల నుంచి బయటకు తీసుకువచ్చేందుకు బ్యాంకులు ఉపయోగపడాలని, మహిళలకు డబ్బు అంటే భయం పోవాలని,బ్యాంకింగ్ లావాదేవీలు,వడ్డీ రేటు,ఈఎంఐ లపై అవగాహన పెంచుకోవాలని కలెక్టర్ సూచించారు. దేశంలో అభివృద్ధి ఫలాలు ప్రతి ఒక్కరికి చేరాలంటే బ్యాంకింగ్ వ్యవస్థను పూర్తి స్థాయిలో ఉపయోగించుకోవాలని కలెక్టర్ తెలిపారు. మహిళలు సొంత బ్యాంకింగ్ ఖాతాలు ప్రారంభించి, మనం చేసే వ్యాపారాలకు సంబంధించిన సంపూర్ణ లావాదేవీలను బ్యాంకుల ద్వారా నిర్వహించాలని అన్నారు. బ్యాంకు నూతన బ్రాంచ్ ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందాలని కలెక్టర్ ఆకాంక్షించారు .పరిసరాల్లో ఉన్న ప్రజలకు బ్యాంకింగ్ సేవలు, సేవింగ్స్,డైరెక్ట్ బెనిఫిషరీ ట్రాన్స్ఫర్ వంటి అనేక సేవలు అందించడం వల్ల వారి జీవన ప్రమాణాలు మెరుగవు తాయని అన్నారు.బ్యాంకులు అందించే రుణాలను మంచి పనులకు వినియోగించి సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ ప్రజలకు పిలుపునిచ్చారు. బ్యాంకింగ్ సేవలు అందడం ద్వారా సమాజంలో స్పష్టమైన మార్పులు కనిపిస్తాయని అన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ 25 మంది లబ్ధిదారులకు పీఎం విశ్వకర్మ కింద 22 లక్షల 50 వేలు,ప్రధానమంత్రి ఉపాధి కల్పన క్రింద 11 మంది లబ్ధిదారులకు కోటి 75 లక్షలు, 124 స్వ శక్తి సంఘాల మహిళలకు 21 కోట్ల 56 లక్షల 50 వేల బ్యాంకు లింకేజ్ రుణాల చెక్కులను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో డీజీఎం ఏ.హనుమంత రెడ్డి,ఏజీఎం లు టి.సర్వేష్, ఎన్.సుధాకర్ రావు, చీఫ్ మేనేజర్ ఆర్.రాజా ప్రసాద్,బ్రాంచ్ మేనేజర్ షేక్ సల్మా పర్వీన్,తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ ఆధ్వర్యంలో కెసిఆర్ జన్మదిన వేడుకలు





**ఆలేరు ఆర్సీ ఫిబ్రవరి 17(తరంగాలు):**
బి ఆర్ ఎస్ అధినేత,తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మదినం సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలంలోని తాజ్పూర్ గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు తాజ్పూర్ గ్రామ ఆపద్బాంధవుడు డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ ఆధ్వర్యంలో గ్రామంలో కేక్ కట్ చేసి, శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం గ్రామంలో ప్రతి ఇంటికి జ్యూట్ బ్యాగులతో పాటు పండ్ల పంపిణీ చేసారు. ఈ సందర్భంగా డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ మాట్లాడుతూ బి ఆర్ ఎస్ పార్టీ అధినేత తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలలో గ్రామంలోని ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నందుకు, బిఆర్ఎస్ కార్యకర్తలకు ధన్యవాదములు తెలిపారు. ఆయన నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నారు.ఈ యొక్క కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఉప సర్పంచ్ ర్యాకల సంతోష, వరిగంటి రమేష్ గౌడ్, టిఆర్ఎస్ గ్రామ శాఖ ప్రధాన కార్యదర్శి బొమ్మరపు బాలరాజు, మాజీ వార్డు మెంబర్ గంజి సందీప్, రాంపల్లి అరుణ్, సోమన నగేష్, టిఆర్ఎస్ పార్టీ నాయకులు ఎస్ కే యాకు, హైమద్, కోట గోవర్ధన్ , షరీఫ్, రాంపల్లి రమాదేవి, రేఖల నరసింహ, పండుగ సందీప్, గుల్లని కొండల్, వరిగంటి నాగరాజు, దేవనూరి బాలయ్య, కోట వెంకటేష్, బీట్కూరి గొల్లని సురేష్, రాములు, బీట్కూరి బిక్షపతి, బొమ్మరపు రాములు, బొమ్మరపు నవీన్, వరిగంటి విట్టల్, సంగరాజు కొండల్, రాంపల్లి బాల నరసింహ, రాంపల్లి సుధాకర్, సోమన బాలయ్య, ఎస్కె అన్వర్, కోట రాములు, సోమన మహేష్, ఎడ్ల వెంకటేష్, పల్లెపాటి సాయికుమార్, పల్లెపాటి స్వామి, పండుగ నిఖిల్, ఎస్కె అమర్, ఎస్కె మహబూబ్, బొమ్మరపు సత్తయ్య, బీట్కురి లోకేష్, బొమ్మరపు మనోజ్ , ధనంజయ, శరన్, మనోజ్, గ్రామ ప్రజలు, నాయకులు, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది.

# మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు







**మహబూబాబాద్ జిల్లా బ్యూరో ఫిబ్రవరి 17 (తరంగాలు)**
సోమవారం జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్,జిల్లాలోని గూడూరు మండల కేంద్రంలో ఉన్న తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ జూనియర్ కాలేజ్, మహాత్మ జ్యోతిరావు పూలే హాస్టల్ (బాలికలు) లను ఆకస్మికంగా తనిఖీ చేశారు,ఈ సందర్భంగా ఆయన వసతి గృహంలోని కిచెన్ షెడ్, స్టోర్ రూమ్, డైనింగ్ హాల్, స్టడీ రూమ్, టాయిలెట్స్, తరగతి గదులు, పరిసరాలను పరిశీలించారు,ఉదయం బ్రేక్ ఫాస్ట్, మధ్యాహ్నం భోజనం, రాత్రిడిన్నర్, మెనూ ప్రకారం పక్కాగా అమలు చేయాలని నాణ్యమైన ఆహార పదార్థాలను వెంట వెంటనే తయారుచేసి అందించాలన్నారు, విద్యాసంస్థలలో ఉత్తమ ప్రతిభ కనబరచడానికి ప్రతి సబ్జెక్టుల వారిగా ప్రత్యేక శ్రద్ధ వహించి పిల్లలకు ఆహ్లాదకరమైన వాతావరణంలో విద్య బోధనలు అందించాలన్నారు,పిల్లలకు షెడ్యూల్ ప్రకారము వైద్య పరీక్షలు నిర్వహించాలన్నారు, వారి యొక్క వ్యక్తిగత వివరాలు,ఆరోగ్య విద్య విషయాలపై ప్రతినిత్యం గమనిస్తూ ఉండాలని వార్డెన్స్,సంబంధిత వెల్ఫేర్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు,పిల్లలతో స్వయంగా మాట్లాడుతూ సబ్జెక్టుల వారిగా వివరాలు అడిగి తెలుసుకున్నారు, పట్టుదలకు చదివి మంచి ఫలితాలు సాధించాలని వారికి సూచించారు,భోజనం సిద్ధం చేసే సిబ్బంది తగిన జాగ్రత్తలు పాటిస్తూ భోజనం సిద్ధం చేయాలన్నారు, వసతి గృహాల పరిసరాలలో సానిటేషన్ చేస్తూ పరిశుభ్రముగా ఉంచుకోవాలని సూచించారు, కలెక్టర్ వెంట స్థానిక తహసిల్దార్ శ్వేత, మండల పరిషత్ అభివృద్ధి అధికారి వీరస్వామి, సంబంధిత సిబ్బంది ఉన్నారు.

తరంగాలు
RNI . TELTEL / 2022 / 83463
Tharangalu Daily News Paper

# ఆలేరు నియోజకవర్గ కేంద్రంలో ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు






-ఆలేరు పట్టణ కేంద్రంలో కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ.

-ఆలేరు పట్టణంలోని అయ్యప్ప దేవాలయంలో మొక్కలు నాటడం జరిగింది.

-గొంగిడి సునీత మహేందర్ రెడ్డి మరియు కల్లూరి రాంచంద్రా రెడ్డి పాల్గొన్నారు.

**ఆలేరు ఆర్సీ, ఫిబ్రవరి 17(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గ కేంద్రంలోని ఆలేరు మున్సిపల్ కేంద్రంలోని అయ్యప్ప దేవస్థానంలో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదినం సందర్భంగా ఆలేరు తాజామాజీ శాసన సభ్యురాలు మాజీ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి మూడు మొక్కలు నాటి అపర భగీరథుడు తెలంగాణ జాతిపిత కెసిఆర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు మరియు బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కల్లూరి రాంచంద్రా రెడ్డి ఆధ్వర్యంలో కేసీఆర్ జన్మదినోత్సవం సందర్భంగా మొక్కలు నాటడం జరిగింది.కేసీఆర్ డబుల్ బెడ్రూం కాలనీ ప్రాంగణంలో మాజీ డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి కేసీఆర్ జన్మదినాన్ని పురస్కరించుకుని బిఆర్ఎస్ పార్టీ శ్రేణులతో కలిసి మొక్కలు నాటి కేసీఆర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు,ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆర్థిక పరమైన నిర్వహణ చేయలేమని ఆలేరు ఎంపిడిఓ కి వినతిపత్రం అందచేసిన పంచాయతీ కార్యదర్శులు



**ఆలేరు ఆర్సీ, ఫిబ్రవరి 17(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం సోమవారం రోజు పంచాయతీ కార్యదర్శుల రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు ఆలేరు మండలంలో పంచాయతీ కార్యదర్శులు మార్చి 1వ తేదీ నుండి గ్రామపంచాయతీ ఆర్థికపరమైన నిర్వహణ చేయలేమని మండల అభివృద్ధి అధికారికి వినతి పత్రం అందజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో కార్యదర్శులు రాహుల్, రామకృష్ణ, ఇందిర, సర్వన్, నాయక్, కనక రాజు, శ్రీలత, తిరుమల చారి, తదితరు పాల్గొన్నారు.

## కేసీఆర్ పుట్టినరోజున యాదగిరిగుట్టలో కేక్ కట్ చేసిన మాజీ మంత్రి





**ఆలేరు ఆర్సీ, ఫిబ్రవరి 17(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలం పట్టణంలో సోమవారం రోజున తెలంగాణ రాష్ట్ర తోలి మాజీ ముఖ్యమంత్రి పుట్టినరోజు సందర్భంగా యాదగిరిగుట్టలో కేక్ కటింగ్ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి,ఆలేరు తాజామాజీ ఎమ్మెల్యేలు గొంగిడి సునీత మహేందర్ రెడ్డి,పైళ్ళ శేఖర్ రెడ్డి, ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్,మాజీ జడ్పీ చైర్మన్ ఎల్మినేటి సందీప్ రెడ్డి,బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణ రెడ్డి, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కల్లూరి రామచంద్రారెడ్డి, చింతల వెంకటేశ్వర్ రెడ్డి,మాజీ గుండాల జడ్పీటీసీ మందడి రామకృష్ణ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ వివిధ శ్రేణుల నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలు





-కేకును కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్....

-పాలనలో ప్రజలకు కష్టాలు... ప్రభుత్వ పాలన పట్ల విరుచుకుపడ్డ మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్...



**కేసముద్రం, ఫిబ్రవరి 17, (తరంగాలు)** తెలంగాణ రాష్ట్ర సాధకుడు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలను కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మండల పార్టీ నాయకుల ఆధ్వర్యంలో సోమవారం నాడు ఘనంగా నిర్వహించారు. కెసిఆర్ గారి బర్త్ డే తో పాటు అనంతరం అన్నదాన కార్యక్రమం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మహబూబాబాద్ మాజీ శాసన సభ్యులు బానోత్ శంకర్ నాయక్, హాజరయ్యారు.పార్టీ శ్రేణులతో కలిసి కేక్ ను కట్ చేసి మాజీ సీఎం కేసీఆర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం ఏర్పాటు చేసిన కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశంలో ఆయన మాట్లాడారు...రాష్ట్రం కోసం కేసీఆర్ ప్రాణత్యాగానికి సిద్ధపడి తెలంగాణ సాధించారని తెలిపారు. తెలంగాణలో అన్నివర్గాలకు సమన్యాయం చేసిన ఘనత కేసీఆర్కే దక్కిందన్నారు.దశాబ్దాలుగా కాంగ్రెస్ పార్టీ చేతిలో రైతులు మోసపోతూనే ఉన్నారని విమర్శించారు.కాంగ్రెస్ పార్టీ మోసపూరిత హామీలిచ్చి అధికారంలోకి వచ్చిందని ఆరోపించారు.మార్పు కోసం కాంగ్రెస్ పార్టీకి ఓటేస్తే,అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్ర ప్రజల జీవితాల్లో చీకట్లు కమ్ముకున్నాయని అన్నారు.ఏడాది కాలంలోనే కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాలను మోసం చేందని విమర్శించారు.తెలంగాణ ప్రజలు కన్న కలలు సాకారం కావాలంటే రాబోవు రోజుల్లో కేసీఆర్ మళ్లీ అధికారంలోకి రావాలని ఆకాక్షించారు. నిండు నూరేళ్ల చల్లగా, ఆయురోగ్యాలతో ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ చంద్రమోహన్,బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నీలం దుర్గేష్, మండల పార్టీ అధ్యక్షుడు మొహమ్మద్ నజీర్ అహ్మద్, కమటం శ్రీనివాస్, గుంజపడుగు కొమ్మలు,మోడెం రవీందర్ గౌడ్, గుగులోత్ వీరు నాయక్,సట్ల వెంకన్న,కొండ్రెడ్డి రవీందర్ రెడ్డి, ఘనపారపు రమేష్, ఎన్నమల ప్రభాకర్, అన్నెపాక వెంకన్న,బిర్రు వెంకన్న,తారా సింగ్, బీమా, బానోత్ వెంకన్న,మోడేం రాజు, బుర్ర కుమారస్వామి, వంగాల అశోక్, మహిళా నాయకురాలు కోమల, లలిత, వివిధ గ్రామాల మాజీ ప్రజా ప్రతినిధులు, ాపార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు....

## బావని నమ్మించి ముంచిన బామ్మరిది



**ఆలేరు ఆర్సీ, ఫిబ్రవరి 17(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం రాయిపల్లి గ్రామంలో జెట్ట కొమురయ్య(61) తండ్రి కీ. శే. ఐలయ్యకు ఈమధ్యకాలంలో భార్య మరియు ఒక్కగానొక్క కుమారుడు అనారోగ్యంతో చనిపోయారు. ఇదే ఆదునుగా భావించిన అతని బామ్మర్ది (భూమాండ్ల మల్లేష్ తండ్రి నర్సయ్య గ్రామం మరియు మండలం మోటకొండూర్) దురుద్దేశంతో ఆస్తి బావ తమ్ముని కుమారునికి దక్కుతుంది అని అతని బావ(జెట్ట కొమురయ్య)ని రాత్రి సమయంలో వచ్చి ఎత్తుకెళ్లి తన ఊర్లో (మోటాకొండూర్) లో బందించి మాయమాటలు చెప్పి ఎవ్వరికి తెలియకుండా దొంగతనంగా రాయిపల్లి గ్రామ శివారులో గల 2 ఎకరాలు (సర్వే నం. 109/ ఆ, 128/ఊ )భూమిని ఆత్మకూరు(ఎం)మండల కార్యాలయంలో ఎజిపిఎ(AGPA) చేపించుకున్నాడని జెట్ట కొమురయ్య పత్రికలకు తెలిపారు.

# నిజామాబాద్ జిల్లాలో ఎమ్మెల్సీ ఎన్నికల సమీక్ష సమావేశం

-ప్రజా ప్రభుత్వంలో 55వేల ప్రభుత్వ ఉద్యోగాలు,

-మహిళలకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం...మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్.

-టిఆర్ఎస్ ,బిజెపి రెండు ఒకటే.. ఎమ్మెల్యే డా.మురళీ నాయక్.



**మహబూబాబాద్ జిల్లా బ్యూరో ఫిబ్రవరి 17 (తరంగాలు)** ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో నిజామాబాద్ జిల్లాలోనీ భూమా రెడ్డి ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన ఎమ్మెల్సీ ఎన్నికల సమీక్ష సమావేశానికి ముఖ్య అతిథిగా మంత్రి జూపల్లి కృష్ణారావుతో కలిసి ఈ సమావేశంలో పాల్గొన్న మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మురళి నాయక్ మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి భారీ మెజార్టీ రావాలని దీని కోసం ప్రతి ఒక్క కార్యకర్త చాలా కష్టపడాల్సి అవసరం ఉందని అంతేకాకుండా కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులను ప్రజలలోకి బలంగా తీసుకెళ్ళాలి అంతేకాకుండా బీజేపీ,బిఆర్ఎస్ రెండు పార్టీలు కూడా కాంగ్రెస్ పార్టీని ఓడగొట్టాలని తపనతో రెండు ఒకటయ్యాయి కానీ మన ప్రభుత్వము అధికారంలో ఉంది మన ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి ఫలాలు మన ప్రభుత్వం వచ్చిన తర్వాత 55,000 ఉద్యోగాలు నియామకాలు నిర్మించి మహిళకు ఉచిత ఆర్టీసీ బస్సు సేవలు అందించి, ఎన్నో అభివృద్ధి ఫలాలను చేసినప్పటికీ కూడా గత ప్రభుత్వ నాయకులు సామాజిక మాధ్యమాలలో మన ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి ఫలలను జీర్ణించుకోలేక మన ప్రభుత్వం పై బురద చల్లుతున్నారు.కావున ప్రతి ఒక్క కార్యకర్త ఒక సోషల్ మీడియా సైన్యం వలె తయారై బిఆర్ఎస్,బీజేపీ నాయకులకు సరైన బుద్ధి చెప్పాలని రేపు జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థినీ భారీ మెజార్టీతో గెలిపించి సీఎం రేవంత్ రెడ్డి గారికి కానుక ఇవ్వాలని ఈ సందర్భంగా తెలియజేస్తున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించి ప్రతిపక్ష పార్టీలకు ముచ్చెమటలు పట్టేలా ఉండాలని ఈ సందర్భంగా తెలియజేస్తున్న ప్రతి ఒక్క కార్యకర్త రేపు జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికలు మరియు స్థానిక సంస్థలు ఎన్నికల్లో కూడా సమన్వయంతో తమ తమ గ్రామాల్లో పార్టీ చేస్తున్న అభివృద్ధి ఫలాలను ప్రతి ఇంటికి చేర్చి ఇంటికి అండగా ఉండాలని ఈ సందర్భంగా తెలియజేస్తున్న. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు నిజామాబాద్ జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు స్థానిక జిల్లా నేతలు మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలు






**తరంగాలు/సంగెం.** మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పసునూరి సారంగపాణి ఆధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి కేసీఆర్ కు మండల ప్రజల పక్షాన శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం వృద్ధులకు పండ్లు పంపిణీ చేసి మొక్కలు నాటారు..ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నిమ్మగడ్డ వెంకటేశ్వర్ రావు,మండల ప్రధాన కార్యదర్శి జక్కమల్లయ్య, జిల్లా మాజీ సర్పంచుల ఫోరం అధ్యక్షుడు పులుగు సాగర్ రెడ్డి, సొసైటీ చైర్మన్ వేల్పుల కుమారస్వామి,మాజీ ఎంపీపీ కక్కెర్ల సదానందం, మండల మాజీ సర్పంచుల ఫోరం అధ్యక్షుడు గుండేటి బాబు,మాజీ సర్పంచులు,మాజీ ఎంపీటీసీలు, జిల్లా, మండల నాయకులు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆలేరు మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ మహిళ అధ్యక్షురాలిగా గ్యాడపాక దీప






**ఆలేరు ఆర్సీ, ఫిబ్రవరి 17(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మున్సిపాలిటీకి కాంగ్రెస్ పార్టీ మహిళ అధ్యక్షురాలిగా గ్యాడపాక దీపను నియమిస్తూ జిల్లా అధ్యక్షురాలు నీలం పద్మ సోమవారం రోజు నియామకా పత్రం అందజేశారు.

## ఎన్.ఎఫ్.హెచ్.సి. ఫౌండేషన్ - మిషన్ విద్య విజ్ఞాన్ సేవ ఆధ్వర్యంలో కెరీర్ గైడెన్స్ పుస్తకాల పంపిణీ




**కేసముద్రం,ఫిబ్రవరి 17, (తరంగాలు)** కల్వల జిల్లా పరిషత్ ఉన్నత మరియు ప్రాథమిక పాఠశాలలలో నేషన్స్ ఫస్ట్ హ్యూమన్ చైన్ (ఎన్.ఎఫ్.హెచ్.సి.) ఫౌండేషన్ సంస్థ వారి మిషన్ విద్య విజ్ఞాన్ సేవలో భాగంగా కెరీర్ గైడెన్స్,ప్రేరణ సదస్సు నిర్వహించి,పదవ తరగతి పాలిటెక్నిక్,జూనియర్ కాలేజీ,గురుకులం ఎంట్రన్స్ పరీక్షల స్టడీ మెటీరియల్స్,డిక్షనరీ,స్వామి వివేకానంద,పెన్స్,అబ్దుల్ కలాం,వివిధ పుస్తకాలు విద్యార్థులకు మరియు పాఠశాల లైబ్రరీ కి ఉచితంగా పంపిణి చేసారని జెడ్.పి.హెచ్.ఎస్. హెడ్ మాష్టర్ బండారు నరేందర్ మరియు ప్రాథమిక పాఠశాల హెడ్ మాష్టర్ వీర రెడ్డి తెలియజేసారు.ఫౌండేషన్ సేవ సైనికులు సుమన్ (అమెజాన్ ఉద్యోగి,నిట్ వరంగల్ పూర్వ విద్యార్థి) మరియు చంద్రశేఖర్ (మాజీ టీచర్) మాట్లాడుతూ ఉపాధ్యాయులను మరియు తల్లితండ్రులను ఎప్పుడు గౌరవించాలని,డ్రీం బిగ్,నిరంతర విద్యాభ్యాసం అవసరం అని సూచించారు.ఐఐటి,నీట్, వివిధ పరీక్షల అవగాహనా చేసుకొని,పోటీ ప్రపంచానికి ధీటుగా ప్రణాళిక చేసుకోవాలని అన్నారు.పాఠశాలల ప్రధానోపాధ్యాయులు బండారు నరేందర్ మరియు వీర రెడ్డి మాట్లాడుతూ ఫౌండేషన్ సేవలను కొనియాడారు.భవిష్యత్ కూడా సహకారం ఉంటుంది అని,విద్యార్థులు ఫౌండేషన్ సేవలు వినియోగించుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో బండారు నరేందర్,వీర రెడ్డి, ఉపాధ్యాయులు సత్యనారాయణ,సదానందం, బాలశౌ రెడ్డి, నాగేందర్ లు ఫౌండేషన్ సభ్యులు సుమన్, చంద్రశేఖర్, మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## మా అసోసియేషన్ అధ్యక్షులు బొడ్డుపల్లి ఉపేంద్రం కుమారుడు ధీరజ్ సుహాస్ జన్మదిన వేడుకలు





**మహబూబాబాద్ జిల్లా బ్యూరో ఫిబ్రవరి 17 (తరంగాలు)** మా అసోసియేషన్ అధ్యక్షులు లయన్ బొడ్డుపెల్లి ఉపేంద్రం,రజిత.ప్రధమ పుత్రుడు బొడ్డుపెల్లి ధీరజ్ సుహాస్ జన్మదినము మరియు ప్రముఖ సాఫ్టవేర్ కంపెనీ జాబ్ సంపాదించిన సందర్బంగా వారి ఇంట్లో జన్మదిన వేడుకలులో శాలువాతో సత్కరించి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేసిన ఏబి ఎస్ ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు సుధాకర్, ఎకనామిక్స్ లెక్చరర్ బొడ్డుపెల్లి శ్రీనివాస్,టూ వీలర్ అసోసియేషన్ అధ్యక్షులు మండ విక్రం గౌడ్, ఎల్ఐసి రాజేందర్, అడ్వకేట్ వడ్లకొండ సుభాష్,తదితరులు.

## ముల్కలపల్లిలో శ్రీభ్రమరాంబ మల్లీఖార్జున స్వామి రేణుక ఎల్లమ్మ ఉత్సవాలు

**ముఖ్య అతిథిగా పాల్గొన్న భువనగిరి పార్లమెంట్ ఇంచార్జీ క్యామ మల్లేష్**




**ఆలేరు ఆర్సీ, ఫిబ్రవరి 17(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గం తూర్కపల్లి మండల పరిధిలోని ముల్కలపల్లి గ్రామ ప్రజల ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాలు మరియు శ్రీ రేణుక ఎల్లమ్మ జాతర మహోత్సవంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న భువనగిరి పార్లమెంట్ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ క్యామ మల్లేష్.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ వివిధ శ్రేణులు పాల్గొన్నాయి.

# మహిళా మార్ట్ ప్రత్యేకత చాటే విధంగా ఏర్పాట్లు చేయాలి



**-జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**
**-సుస్థిర జీవనోపాధి లక్ష్యంగా మహిళా మార్ట్ ఏర్పాటు ఉండాలి**
**-సీక్వెల్ రోడ్డులోని మహిళా మార్ట్ ఏర్పాటు భవనాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్**



**ఖమ్మం జిల్లా బ్యూరో జనవరి 17(తరంగాలు) ఖమ్మం :** మహిళా మార్ట్ ప్రత్యేకత చాటి చెప్పే విధంగా ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.సోమవారం జిల్లా కలెక్టర్,సీక్వెల్ రోడ్డులో మహిళా మార్ట్ ఏర్పాటు చేయు భవనాన్ని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా.పి.శ్రీజ తో కలిసి పరిశీలించి చేయవలసిన ఏర్పాట్లపై పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ మహిళా మార్ట్ ముందు పార్కింగ్ ఉండే విధంగా ఏర్పాట్లు చేయాలనీ,స్లైడింగ్ గేట్ ఏర్పాటుచేయాలని,మహిళా మార్ట్ కు ఆకర్షణీయంగా పెయింటింగ్ వేసే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. మొదటిసారిగా మహిళల చేత రిటైల్స్ స్పేస్ ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. మహిళా మార్ట్ విజయవంతంగా లాంచ్ అయిన తర్వాత ఖమ్మం నగరంలో మరి కొన్ని ఏర్పాటు చేసేందుకు ప్రణాళికలు తయారు చేస్తున్నామని అన్నారు.మహిళా మార్ట్ లో స్వశక్తి మహిళా సంఘాలచే తయారుచేసిన పదార్థాలు, వస్తువులు విక్రయించడం జరుగుతుందని,ఉత్పత్తుల వివరాలు,తయారీ విధానం,అమ్మే మహిళ స్టోరీనీ డాక్యుమెంట్ చేస్తూ ప్రదర్శించాలని అన్నారు.ఖమ్మం జిల్లా బ్రాండింగ్ వచ్చేలా చూడాలని,ప్రైవేట్ షాపింగ్ మాల్స్ లో అనుసరిస్తున్న మోడల్ లను పరిశీలించి మహిళ మార్ట్ ప్రత్యేకతగా ఉండేలా తయారు చేయాలని,ఖమ్మం జిల్లాలోని స్వశక్తి మహిళా సంఘాల ద్వారా తయారు చేయబడే వస్తువులకు మంచి మార్కెటింగ్ మన మహిళా మార్ట్ ద్వారా అందించి అధిక ఆదాయం సంపాదించేలా చూడాలని అన్నారు.మార్చి మొదటి వారంలోగా మహిళా మార్ట్ గ్రౌండ్ అయ్యే విధంగా మన కార్యాచరణ ఉండాలని కలెక్టర్ తెలిపారు.మహిళా సంఘాల ద్వారా లాభదాయకంగా నడిచే యూనిట్లపై ప్రచారం కల్పించాలని అన్నారు.మహిళా మార్ట్ లో మహిళా సంఘాల ద్వారా తయారు చేసే పదార్థాలకు బ్రాండింగ్ కలిగించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు.ప్రతి వస్తువుపై మేడ్ ఇన్ ఖమ్మం స్టిక్కరింగ్ ఉండాలని,పదార్దాల బ్రాండింగ్ పెంచేందుకు ప్రయత్నించాలని అన్నారు.మహిళా మార్ట్ కు అవసరమైన నిధులను డి.ఆర్.డి.ఓ.ద్వారా రెండు రోజులలో అందించడం జరుగుతుందని,పనులు నాణ్యతగా చేపట్టాలని కలెక్టర్ తెలిపారు.కాంపౌండ్ వాల్,బ్రిక్ వర్క్,వైట్ సర్ఫేస్ వచ్చే సోమవారం నాటికల్లా పూర్తి చేసి పెయింటింగ్ చేసే విధంగా సిద్ధం చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో డి.ఆర్.డి.ఓ. సన్యాసయ్య,పీఆర్ ఇఇ వెంకట్ రెడ్డి,సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులు ఇక ఉద్యమాలకు సిద్ధం కావాలి

**-జర్నలిస్టులకు కేటాయించిన భూమిని ఇళ్ల స్థలాలుగా పంపిణీ చేయాలి**
**-ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు డిమాండ్**
**-ఇళ్ల స్థలాల కేటాయింపులో నిర్లక్ష్య వైఖరి**
**-చెవిలో పూలు పెట్టుకొని నిరసన వ్యక్తం చేసిన జర్నలిస్టులు**






**ఖమ్మం జిల్లా బ్యూరో/జనవరి 17(తరంగాలు):** ఖమ్మం జర్నలిస్టులకు కేటాయించిన 23 ఎకరాల స్థలాన్ని తక్షణమే జర్నలిస్టులకు అప్పగించి స్థలాలను పంపిణీ చేయాలని,అందుకు అవసరమైన కార్యాచరణను వేగవంతం చేయాలని ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు అధికారులను డిమాండ్ చేశారు.ఖమ్మం ప్రెస్ క్లబ్ లో సోమవారం జరిగిన జర్నలిస్టుల సమావేశంలో గుద్దేటి రమేష్ బాబు మాట్లాడుతూ.. గత మూడు దశాబ్దాలుగా జర్నలిస్టులు సొంత ఇంటి కోసం ఎదురుచూస్తున్నారని,గత సర్కార్ జర్నలిస్టులకు 23.2 ఎకరాల స్థలాన్ని కేటాయిస్తూ క్యాబినెట్ తీర్మానం చేసి జీవోను విడుదల చేసిందని,కానీ రోజురోజుకు జరుగుతున్న పరిణామాలు చూస్తుంటే జర్నలిస్టులకు అన్యాయం జరిగే అవకాశం ఉందని,రేవంత్ రెడ్డి ప్రభుత్వం హౌసింగ్ సొసైటీ కి తక్షణమే భూమిని అప్పగించి జర్నలిస్టులను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.మూడు జర్నలిస్ట్ యూనియన్లు,హౌసింగ్ కమిటీ, ఖమ్మం ప్రెస్ క్లబ్ కమిటీతో సమన్వయంగా వ్యవహరించి సమస్య పరిష్కారం కోసం ఐక్య ఉద్యమాలు నిర్వహించాలని సూచించారు.సభ్యత్వాలు రాని జర్నలిస్టులకు తక్షణమే సభ్యత్వాలు ఇవ్వాలని,ఇళ్ల స్థలాల సాధన కోసం ఇకపై దశల వారి ఆందోళనలు నిర్వహించాలని,అందుకు అవసరమైన జేఏసీ ని ఏర్పాటు చేయాలని కోరారు. దశలవారి ఉద్యమం లో జర్నలిస్టులు,డెస్క్ జర్నలిస్టులు,వీడియో గ్రాఫర్లు, ఫోటోగ్రాఫర్లు,పలు విభాగాలకు చెందిన జర్నలిస్టు మిత్రులు పాల్గొని ఆందోళన కార్యక్రమాలను విజయవంతం చేయాలని, అందుకు అవసరమైన చొరవ మూడు యూనియన్లు, హౌసింగ్ కమిటీ తీసుకోవాలని సూచించారు.ఖమ్మం జర్నలిస్టులకు కేటాయించిన 23 ఎకరాల భూమిని జర్నలిస్టులకు అప్పగించే అంశంలో తీవ్ర నిర్లక్ష్యం వైఖరికి నిరసనగా జర్నలిస్టులు చెవిలో పువ్వులు పెట్టుకొని నిరసన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో టి జె ఎఫ్ నగర ప్రధాన కార్యదర్శి అమరవరపు కోటేశ్వరరావు,సీనియర్ డెస్క్ జర్నలిస్టులు నారాయణ రావు,ప్రసాద్ రావు, జిల్లా ఉపాధ్యక్షులు చక్రవర్తి,ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ కే జానీ పాషా,ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి కొరకొప్పుల రాంబాబు,కోశాధికారి బిక్కి గోపి,సహాయ కార్యదర్శులు మూల జీవన్ రెడ్డి,మేడి రమేష్,ఎలక్ట్రానిక్ మీడియా నగర అధ్యక్షులు యలమందల జగదీష్,సూర్య బ్యూరో సత్యనారాయణ,మహిళ ప్రతినిధులు వంగూరి ఈశ్వరి,రోజా,శ్రీదేవి,జర్నలిస్టు నాయకులు సంతోష్,అంతోటి శ్రీనివాస్, పానకాలరావు,తిరుపతి రావు, గోవింద్,వెంకటరెడ్డి, హుస్సేన్,వెంకటాద్రి, నాగేష్,గణేష్,సూర్య,శ్రీధర్,నాగేశ్వరరావు,శ్రీనివాస్,ఉపేందర్,వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# వయో వృద్దుల చట్టం విచారణలో అధికారుల పనితీరు మారాలి

**-ఆల్ సీనియర్ సిటిజన్ జిల్లా అధ్యక్షులు శెట్టి బాలయ్య యాదవ్, జిల్లా ఉపాధ్యాక్షులు ప్రతికంఠం పూర్ణచందర్ రాజు**





**ఆలేరు ఆర్సీ, ఫిబ్రవరి 17(తరంగాలు):** ఆర్డీవో కార్యాలయంలో సోమవారం రోజు విచారణ జరగవలసిన దరఖాస్తుదారు జెట్ట మల్లమ్మ భర్త ఐలయ్య రాయిపల్లి గ్రామం ఆత్మకూరు(ఎం)మండలం వయో వృద్ధురాలు అనుకోని పరిస్థితులలో మరణించడం జరిగింది. రెండు నెలలకు పైగా ఆమె అర్జీని పరిష్కరించమని కోరుతూ జిల్లా కలెక్టర్ , ఆర్డీఓ కార్యాలయం చుట్టూ తిరిగింది. కానీ రెండు నెలలైనా పరిష్కారం కాలేదు. కలెక్టర్ కార్యాలయం నుంచి ఆర్డిఓ కార్యాలయమునకు అర్జీ వచ్చింది. కానీ ఇంతవరకు పరిష్కరించబడలేదు. సోమవారం రోజు విచారణ ఉండింది. కానీ ఈ లోగ మనస్థాపానికి గురై ఆమె తన గృహంలో మరణించింది. మన ట్రిబునల్ వ్యవహార శైలి బాగుపడాలి. అర్జీ ఇచ్చి నెలలు దాటినా నోటీసులు ఇవ్వటం లేదు. అధికారులు విచారణ చేయటం లేదు. విచారణ సంఘం సభ్యులకు ఇచ్చి చేతులు దులుపుకుంటున్నారు. తీరు మారాలని వృద్దులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆల్ సీనియర్ సిటిజన్ జిల్లా అధ్యక్షులు శెట్టి బాలయ్య యాదవ్, జిల్లా ఉపాధ్యక్షుడు ప్రతికంఠం పూర్ణచందర్ రాజు డిమాండ్ చేసారు.వీరి వెంట జెట్ట యాదగిరి, పర్వాల నర్సయ్య, పురుషోత్తం, మాద నర్సయ్య ఉన్నారు.

# శ్రీ సద్గురు సంత్ సేవలాల్ మహారాజు జయంతి వేడుకలు



**మహబూబాబాద్ జిల్లా బ్యూరో ఫిబ్రవరి 17 (తరంగాలు)**
మహబూబాబాద్ జిల్లా, నెల్లికుదురు మండలం, వావిలాల గ్రామ శివారు, బోటి మీద తండా లో సంతు గురు శ్రీ సేవాలాల్ 286 వ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. వావిలాల స్టేజి నుండి బోటిమీది తండా వరకు డీజే పాటలతో గిరిజన మహిళలు సాంప్రదాయ వస్త్రాలతో నృత్యాలు చేస్తూ కిసాన్ పరివార్ సంస్థ సీఈవో డాక్టర్ వివేక్ కు ఘనంగా స్వాగతం పలికారు. గిరిజన మహిళలతో డాక్టర్ వివేక్ ఉత్సాహంగా నృత్యం చేశారు. ఈ కార్యక్రమానికి డాక్టర్ వివేక్ ముఖ్యఅతిథిగా హాజరై గిరిజనుల ఆరాధ్య దైవమైన సంత్ సేవాలాల్ కి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం గిరిజనులకు అన్నదాన కార్యక్రమం చేశారు. ఈ సందర్భంగా వివేక్ మాట్లాడుతూ. తెలంగాణ అసెంబ్లీ మంత్రివర్గంలో గిరిజనులకు ప్రాతినిధ్యం దక్కలేదని ఒక్క గిరిజన ఎమ్మెల్యే కైనా మంత్రి పదవి ఇచ్చి లంబాడ జాతిని గౌరవించాలని, అలాగే పార్లమెంట్ మంత్రివర్గంలో తెలంగాణ నుండి ఒక్క గిరిజన ఎంపి కైనా మంత్రి పదవి ఇవ్వాలని ఏఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ను డిమాండ్ చేస్తున్నాను. ఇది నా ఒక్కడి అభీష్టం కాదు రాష్ట్ర గిరిజనులందరి ఆకాంక్ష .లంబాడ భాషను కూడా ఒక లిపి గా చేసి దాన్ని ఎనిమిదో షెడ్యూల్ లో చేర్చవలసిందిగా మెంబర్ ఆఫ్ పార్లమెంటెన్లను కోరుకుంటున్నాను. మీరందరూ కూడా కలిసి లంబాడి జాతి అభివృద్ధికి తోడ్పడుతారని ఆశిస్తున్నాను. జాతి మనకేమిచ్చింది, మనము జాతికి ఏమిచ్చామనేది ఒక్కసారి ఆత్మ పరిశీలన చేసుకోవాలని, మనందరి సంపాదనలో ఒక శాతమో లేక రెండు శాతమో జాతి గురించి ఆలోచించి లంబాడ జాతి అభివృద్ధికి తోడ్పడాలని ఆశాభావాన్ని తెలియజేస్తున్నాను.

# గణపురంలో ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు



**గణపురం, ఫిబ్రవరి 17(తరంగాలు):**
గణపురం మండల కేంద్రంలో సోమవారం మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలు బి.ఆర్.ఎస్ నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించి స్వీట్లు ను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల అధ్యక్షులు మోతె కరుణాకర్ రెడ్డి భూపాలపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పోలుసాని లక్ష్మీనరసింహారావు టిఆర్ఎస్ సీనియర్ నాయకులు బైరా గాని కుమారస్వామి గౌడ్, పేరాల దేవేందర్ రావు మాజీ సర్పంచులు రామంచ భద్రయ్య, తోట మానస– శ్రీనివాస్, కట్ల శంకరయ్య, గాజర్ల చింటూ గౌడ్, ఎండి హఫీజ్ ,మంతుర్తి భద్రయ్య, శ్రీ పెల్లి రమణ చారి రాజ్ కుమార్ బి ఆర్ ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షులు పెద్ద ఎత్తున కార్యకర్తలు పాల్గొన్నారు.

# గిరిజనుల ఆరాధ్యదైవం సేవాలాల్ గుడి నిర్మాణం పేరుతో రాజకీయం.

**-మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్ భేషరతుగా క్షమాపణలు చెప్పాలి.**
**-ఎమ్మెల్యే మురళీ నాయక్ పై చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలి.**
**-ఎమ్మెల్యేగా గెలిచింది రాజీనామా చెయ్యడానికి కాదు. ప్రజాపాలన అందించడానికి.**
**-ప్రజాస్వామ్యంపై గౌరవం లేని మాజీ ఎమ్మెల్యే. సేవాలాల్ గుడిపేరుతో నిర్మించిన భవనాలు చట్టబద్ధమైనవేనా.**
**-శంతన్ రామరాజు,కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు,జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి.**



**మహబూబాబాద్ జిల్లా బ్యూరో ఫిబ్రవరి 17 (తరంగాలు)**
మాజీ ఎమ్మెల్యే భానోత్ శంకర్ నాయక్ భేషరతుగా క్షమాపణలు చెప్పాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్రకార్యదర్శి శంతన్ రామరాజు డిమాండ్ చేశారు. సేవాలాల్ జయంతి సందర్భంగా ఎమ్మెల్యే మురళీ నాయక్ పట్ల మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్ వ్యాఖ్యలను నిరసిస్తూ మహబూబాబాద్ మున్సిపల్ పరిధి 23వ. వార్డులో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. నాయకులు కోలా సత్యం సారధ్యంలో కమ్మగాని కృష్ణమూర్తి అధ్యక్షతన జరిగిన ఈసమావేశంలో శంతన్ రామరాజు మాట్లాడారు. గిరిజనుల ఆరాధ్యదైవం సేవాలాల్ గుడి నిర్మాణం పేరుతో రాజకీయం చెయ్యడం సరికాదన్నారు. ప్రభుత్వ భూమిలో ప్రభుత్వ నిధులతోపాటు గిరిజనుల సహాయసహకారాలతో నిర్మించిన భవనాలు తనవిగా పేర్కొనడం పట్ల గిరిజనులతో పాటు సభ్యసమాజం వ్యతిరేకిస్తున్న విషయాన్ని గుర్తించాలన్నారు. ఈవిషయంలో ఎమ్మెల్యే మురళీ నాయక్ రాజీనామా చేసి మళ్ళీ గెలవాలనడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ఎమ్మెల్యేగా గెలిచింది ఐదేండ్లు ప్రజలకు సేవచెయ్యడానికే అని అన్నారు. మురళీ నాయక్ అంటే బ్రాండ్ అని పారదర్శక పాలనకు నిదర్శనమన్నారు. తన జీవితంలో ఏతప్పు చెయ్యని మచ్చలేని మంచి మనిషని కొనియాడారు. రెండున్నర దశాబ్దాలుగా వైద్య వృత్తిలో లాభాపేక్షలేని సేవలు చేస్తూ వేలాదిమంది ప్రజల ప్రాణాలు కాపాడిన మహోన్నత వ్యక్తి మురళీ నాయక్ అని కితాబిచ్చారు. యాభైవేల పైచిలుకు మెజార్టీతో ప్రజలు సృష్టించుకున్న ప్రజాసేవకుడు మురళీ నాయక్ అని అన్నారు. గెలిచిన సంవత్సర కాలంలోనే ముఖ్యమంత్రితో కొట్లాడి 370 కోట్ల ప్రభుత్వ నిధులతో నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న నాయకుడు మురళీ నాయక్ అని అన్నారు. ఇప్పటికైనా శంకర్ నాయక్ వాస్తవాలు గ్రహించి ఎమ్మెల్యే మురళీ నాయక్ పట్ల చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. సేవాలాల్ పేరుతో నిర్మించిన భవనాలకు చట్టబద్ధత ఉందా అని ప్రశ్నిస్తున్న ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. ఆభూమి విషయంలో ఆనంతారం గ్రామానికి చెందిన బీసీ యాదవ బిడ్డ ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన విషయం అందరికీ తెలిసుందే అన్నారు. రెండుసార్లు ఎమ్మెల్యేగా ఉన్న శంకర్ నాయక్ ప్రజాస్వామ్యం పట్ల ఏమాత్రం గౌరవం వున్నా ఈవిషయంలో వాస్తవాలు చెప్పి తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గోనె శ్యామ్ రావు, అల్వాల లాలయ్య, బండి శ్రీహరి, భట్టు వెంగల్, ఎర్రంశెట్టి శంకర్, సూరనేని కిషన్ రావు తదితరులు పాల్గొన్నారు.

# మహబూబాబాద్ జిల్లా ఎస్పీ మరిపెడ పోలీస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ

**-సైబర్ నేరాల బారిన పడకుండా ప్రజలను నిత్యం అప్రమత్తం చేస్తూ ఉండాలి.**
**-అక్రమ ఇసుక రవాణాకు నో ఛాన్స్..ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్.**





**మహబూబాబాద్ జిల్లా బ్యూరో ఫిబ్రవరి 17 (తరంగాలు)**
జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపిఎస్ మరిపెడ సర్కిల్ మరియు పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ పరిసరాలను స్టేషన్ లోపల 5ఎస్ విధానాన్ని పరిశీలించారు. అనంతరం అక్కడ ఉన్న పోలీస్ అధికారులు మరియు సిబ్బందికి పలు సూచనలు చేశారు. పోలీస్ స్టేషన్ పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని,వివిధ సమస్యలతో పోలీస్ స్టేషన్కు వచ్చే బాధితులకు న్యాయం చేకూర్చే విధంగా బాధ్యతగా మెలగాలని సూచించారు. అనంతరం పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన పలు కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు. పోలీస్ స్టేషన్లో పనిచేసే అధికారులు సిబ్బంది సమస్యలను అడిగి తెలుసుకున్నారు.. సైబర్ నేరాల బారిన పడకుండా జిల్లా ప్రజలను ఎప్పటికప్పుడు విస్తృతస్థాయిలో ప్రచారం చేయాలని తెలిపారు. ఇసుక అక్రమ రవాణా చేస్తే కఠినంగా వ్యవహారించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మరిపెడ సీఐ రాజ్ కుమార్ గౌడ్, డీసీఆర్బీ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ, ఎస్.ఐ సతీష్ మరియు ఎస్.ఐ సంతోష్, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజావాణి ఫిర్యాదులపై ప్రత్యేక దృష్టి పెట్టాలి





**జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**

**నల్గొండ ఆర్సి/ .ఫిబ్రవరి 17,తరంగాలు:**
ప్రజావాణి ఫిర్యాదులపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి జిల్లా అధికారులతో కోరారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ప్రజల వద్ద నుండికలెక్టర్ ఫిర్యాదులను స్వీకరించారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రవర్తన నియమావళి సందర్భంగా గత రెండు వారాలుగా నిలిపివేసిన ప్రజావాణి కార్యక్రమం ఈ సోమవారం ప్రారంభం కాగా 25 మంది ఫిర్యాదుదారులు వారి ఫిర్యాదులను జిల్లా కలెక్టర్ కు సమర్పించారు. కాగా జిల్లా కలెక్టర్ అనంతరం జిల్లా అధికారులతో నిర్వహించిన సమీక్ష సందర్భంగా వివిధ పథకాల కింద చేపట్టిన పనుల పురోగతిపై సమీక్షించారు. ముఖ్యంగా అమ్మ ఆదర్శ పాఠశాల కింద పనుల మంజూరి, పనుల గ్రౌండింగ్, పురోగతి, తదితర అంశాలను అడిగి తెలుసుకున్నారు. అవసరం లేని చోట పనులు మంజూరైనట్లైతే వెంటనే వాటిని రద్దు చేయాలని, పనులు మొదలు పెట్టన చోట మొదలు పెట్టాలని, పనులలో పురోగతి రావాలని ఆమె సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో స్వీకరించిన దరఖాస్తులన్నింటిని ప్రత్యేకంగా పరిష్కరించాలని, జాప్యం చేయవద్దని అన్నారు. అలాగే ప్రజావాణి ఫిర్యాదులకు ప్రాధాన్యతను ఇవ్వాలని



అన్నారు. ఎప్పటిలాగే ఈ సోమవారం వ్యక్తిగత సమస్యలు, భూములకు సంబంధించిన విషయాలపై ఎక్కువ ఫిర్యాదులు వచ్చాయి. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్, డిఆర్డిఓ శేఖర్ రెడ్డి, తదితరులున్నారు.

# ఘనంగా కెసిఆర్ జన్మదిన వేడుకలు...



**నెక్కొండ,ఫిబ్రవరి 17, ( తరంగాలు):**
నెక్కొండ మండల కేంద్రం ఖచ్చిర్ బండ వద్ద మాజీ ముఖ్యమంత్రి,భారత రాష్ట్ర సమితి అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు పుట్టినరోజు సందర్భంగా కాలనీవాసుల ఆధ్వర్యంలో కేక్ కటింగ్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారులు బత్తిని యాకయ్య,బూరుగు బుచ్చయ్య,చిదురాల శంకరయ్య,ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు ఈదునూరి వెంకన్న,పలుసం ముత్తయ్య,సుధనపు ప్రభాకర్, గోలి బిక్షపతి,ఈదునూరి రాఘవ,నెక్కొండ పట్టణ యూత్ అధ్యక్షులు బొడ్డుపల్లి రాజు,యూత్ నాయకులు ఈదునూరి శ్రీనాథ్,వడ్డూరి సంపత్,మార్క వెంకటేష్, బానోత్ ప్రవీణ్,వీరగోని రమేష్, వీరగోని ప్రశాంత్,బత్తిని చంద్రయ్య,బొమ్మరబోయిన ముత్తయ్య, మహమ్మద్ అమీర్, కొయ్యడి వినీష్, మహమ్మద్ నజీర్,మహమ్మద్ ఆరిఫ్,రేగుల అఖిల్, మొగులోజు రోహిత్,(రాజా) తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ జన్మదిన వేడుకలు





**నెక్కొండ ఫిబ్రవరి 17 ( తరంగాలు):**
నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి ఆదేశాల మేరకు మండల అధ్యక్షులు సంగని సూరయ్య ఆధ్వర్యంలో నెక్కొండ మండల కేంద్రంలో బీఆర్ఎస్ అధినేత,మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వృక్షార్చన కార్యక్రమంలో భాగంగా నెక్కొండ అంబేద్కర్ స్టాచ్ సెంటర్లో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మొక్కలు నాటారు.ఈ కార్యక్రమంలో పి ఏ సి ఎస్ చైర్మన్ మారం రాము,మాజీ ఎంపీపీ జాటోత్ రమేష్ నాయక్,లాయర్ కొమ్ము రమేష్ యాదవ్,మాజీ సొసైటీ చైర్మన్ కొమ్మారెడ్డి రవీందర్ రెడ్డి,మాజీ మార్కెట్ చైర్మన్ గుంటుక సోమయ్య, మాజీ వైస్ ఎంపీపీ ధోనికేనా సారంగాపాణి,మాజీ వైస్ ఎంపీపీ కర్పూరపు శ్రీనివాస్,నాయకులు కారింగుల సురేష్ గౌడ్,పట్టణ అధ్యక్షులు కొణిజేటి బిక్షపతి,ఈదునూరి యాకన్నా,రామాలయ కమిటీ మాజీ చైర్మన్ పొడిశెట్టి సత్యం,మాజీ సర్పంచ్ లు మాదాసు అనంతలక్ష్మి రవి,సురేందర్,పట్టణ మాజీ ఉప సర్పంచ్ విరభద్రం,తోట సాంబయ్య,దాసరి శ్రీనివాస్,వాగ్య నాయక్,కృష్ణ రావు,లింగ్య,ఈదునూరి వెంకన్న,సోషల్ మీడియా ఇంచార్జ్ మాతంగి రాజు,ఖలీల్ యువ,సిరిపోతుల సురేష్,చార్ల సుధీర్ రెడ్డి,ముద్దం శ్రీను,రేగుల అశోక్,విజేందర్,శ్రీనాథ్,కిషన్ రెడ్డి,కొయ్యడ శ్రీను,లాక్కుల సంతోష్,జిల్లా ప్రేమ్,రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# స్కూలు విద్యార్థులకు కంటి పరీక్షలు





**వరంగల్ ప్రతినిధి,17 ఫిబ్రవరి, తరంగాలు :**
స్కూల్ విద్యార్థిని విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించినట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి వరంగల్ డాక్టర్ బి సాంబశివరావు తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ బి సాంబశివరావు మాట్లాడుతూ వరంగల్ జిల్లాలో 36368 మంది విద్యార్థినీ,విద్యార్థులు ఉండగా అందులో 33,516 మందికి కంటి పరీక్షలు (92. 36శాతం ) నిర్వహించడం జరిగిందని తెలిపారు. అందులోనుండి 1074 మంది కంటి దృష్టిలోపాలతో బాధపడుతున్న విద్యార్థినీ, విద్యార్థులను గుర్తించి వారికి సోమవారం నుండి ఏరియా హాస్పిటల్ వర్ధన్నపేట,జనరల్ హాస్పిటల్ నర్సంపేట,రీజినల్ ఐ హాస్పిటల్ వరంగల్ నందు తిరిగి నేత్ర వైద్యులతో పరీక్షలు చేస్తూ ఆన్లైన్ లో స్టేట్ కి పంపించడం జరుగుతుందన్నారు.43 మందికి రీజనల్ హాస్పిటల్ వరంగల్, 32 మంది జనరల్ హాస్పిటల్ నర్సంపేట, 20 మందికి ఏరియా హాస్పిటల్ వర్ధన్నపేటలో పరీక్షలు చేయడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమము సోమవారం నుండి మార్చ్ మూడవ తారీకు వరకు పూర్తి చేయాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు తెలిపారు. జిల్లాలో జిల్లా ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్ డాక్టర్ ప్రకాష్ పర్యవేక్షణలో ఆర్ బి ఎస్ కే వైద్యాధికారులు సిబ్బంది విద్యార్థినీ విద్యార్థులకు పైన పేర్కొన్న సెంటర్లలో కార్యక్రమమును నిర్వహిస్తున్నారని తెలిపారు.

# కేటీఆర్ సేన ఆధ్వర్యంలో ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు



**గణపురం ఫిబ్రవరి 17 (తరంగాలు):**
కేటీఆర్ సేన ఆధ్వర్యంలో సోమవారం మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.బి అర్ ఎస్ పార్టి వర్కింగ్ ప్రెసిడెంట్.కల్వకంట్ల తారకరామా రావు కెటిఆర్ సేన రాష్ట్ర అధ్యక్షులు మెంగాని మనోహర్ ఆదేశాలతో మాజీ ముఖ్యమంత్రి కల్వకంట్ల చంద్ర శేఖర్ రావు ముందస్తుగా పేదప్రజలతో (రైతు కులీలతో) కలిసి కేక్ కట్ చేసి పండ్లు పంపిణీ చేసినట్లు భూపాలపల్లి జిల్లా కెటిఆర్ సేన అధ్యక్షులు వీసం భరత్ రెడ్డి కెటిఆర్ సేన భూపాలపల్లి నియొజకవర్గ అధ్యక్షులు పిన్నింటి మణిదీప్ రావు లు తెలిపారు.

# గ్రీవెన్స్ డేలో ఫిర్యాదులను పరిశీలించిన జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్

**నల్గొండ ఆర్సి/ ఫిబ్రవరి 17,తరంగాలు:**
గ్రీవెన్స్ డేలో ఫిర్యాదులు, సైబర్ నేస్తం కార్యక్రమం ద్వారా మోసపోయిన బాధితుల సమస్యలను జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ పరిశీలించారు. ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో బాగంగా జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన దాదాపు 35 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి తమ సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి పూర్తి వివరాలు సమర్పించాలని ఆదేశించారు.ఎక్కువగా భూ సమస్యలు, ఫైనాన్స్ సమస్యలు, భార్యాభర్తల మధ్య సమస్యలు రాగా బాధితుల ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి చట్ట పరంగా బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలని అన్నారు. అలాగే డయల్ యువర్ సైబర్ నేస్తంకి సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోయిన నలుగురు బాధితులు నేరుగా పిర్యాదు మరియు ఆరుగురు బాధితులు ఫోన్ కాల్ ద్వారా వారి సమస్యలు తెలియజేయడం జరిగింది.ఎవరైనా బాధితులు సైబర్ మాసాలకు గురి అయితే వెంటనే



1930 గాని, https://www.cybercrime.gov.in గాని సమాచారం అందించాలని కోరారు.ప్రతి సోమవారం 11గంటల నుండి 2 గంటల వరకు సైబర్ బాధితుల కొరకు డయల్ యువర్ సైబర్ నేస్తం అనే కార్యక్రమం ఉంటుందని మీ సమస్యలు తెలుసుకొనుటకు ఫోన్ నంబరు 8712658079 కాల్ చేయగలరని తెలిపారు.

# సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలు

**తరంగాలు /సంగెం.**
మండల కేంద్రంలో నిర్వహించిన బంజారాల ఆరాధ్య దైవం, సంఘ సంస్కర్త శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 286 జయంతి ఉత్సవాల ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం సేవాలాల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, గిరిజన సాంప్రదాయాల ప్రకారం నిర్వహణ కమిటీ, కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి బొగ్ బండార్ సమర్పించారు అంతకుముందు లంబాడి నృత్యం, ఆటపాటలతో సేవాలాల్ ఉత్సవాలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.....బంజారాల ఆరాధ్య దైవం సేవాలాల్ మహారాజ్ జయంతి శు భాకాంక్షలు తెలిపారు. బంజారా జాతికి ఆధ్యాత్మిక మార్గదర్శిగా శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ నిలిచారని తెలిపారు. జంతుబలులు, మూఢనమ్మకాలకు వ్యతిరేకంగా గిరిజనులను చైతన్య పరిచిన నేత సంత్ సేవాలాల్ మహారాజ్ అని, ఆయన ఆశయాలను సీఎం రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు తీసుకువెళ్తుందనీ అన్నారు. సేవాలాల్ దేవాలయానికి మండల కేంద్రంలో భూమిని కేటాయిస్తామని, పరకాల నియోజకవర్గానికి రాష్ట్ర ప్రభుత్వం 3 లక్షల 30వేల నిధులు వెచ్చించినదని,



వీరంతా భూమిని, కష్టాన్ని, ధర్మాన్ని నమ్ముకున్నవారు అని అన్నారు. అట్టడుగు వర్గాల అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేసిన మహోన్నత వ్యక్తి శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ అని, గిరిజన హక్కుల కోసం అనేక పోరాటాలు చేశారని, వారి కృషి మరువలేనిది అన్నారు. గిరిజనులకు సంబంధించిన హక్కులను రక్షించడానికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ముందు ఉంటుందని, ప్రతి ఒక్కరూ ఆయన అడుగుజాడల్లో నడుస్తూ జాతి ఐక్యత అభివృద్ధి కోసం కృషి చేయాలని అన్నారు.పండుగ వాతావరణం మధ్య వేడుకలు జరుపుకోవడం ఆనందాన్ని ఇచ్చిందని, కాంగ్రెస్ ప్రభుత్వం బంజారుల అభివృద్ధికి కట్టు బడి ఉందన్నారు. గిరిజన తండాల్లో మౌలిక వసతులు కల్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నిర్వహణ కమిటీ అధ్యక్షురాలు గుగులోతు వీరమ్మ గోపీ సింగ్, నిర్వహణ కమిటీ అధ్యక్షుడు గుగులోతు రమేష్ నాయక్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మాధవరెడ్డి, మాజీ ఎంపీపీ కందగట్ల కళావతి నరహరి, నియోజకవర్గ అధికార ప్రతినిధి జనగాం రమేష్ గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు నరసింహ నాయక్, అచ్చ నాగరాజు, వర్కింగ్ ప్రెసిడెంట్ మెట్టుపల్లి రమేష్, నాయకులు విలాసాగరం వెంకటేశ్వర్లు, యండి పాషా, మునుకుంట్ల కోటి, గుగులోతు లక్ష్మణ్, రామ్ ధన్, తదితరులు పాల్గొన్నారు.

# తాండవ కృష్ణ భారతీయ నృత్యోత్సవ 15 వసంతాల నాట్యోత్సవ కార్యక్రమం





**-15 వసంతాల నట్యోత్సవ వేడుకల్లో పాల్గొన్న...**
**మహబూబాబాద్ ఎమ్మెల్యే డా" భూక్యా మురళి నాయక్ దంపతులు..**

**మహబూబాబాద్ జిల్లా బ్యూరో ఫిబ్రవరి 17 (తరంగాలు)**
హైదరాబాద్ రవీంద్ర భారతి వేదికగా జరుగుతున్న తాండవ కృష్ణ భారతీయ నృత్యోత్సవ 15 వసంతాల నాట్యయోత్సవ కార్యక్రమంలో రవీంద్రభారతి ఆడిటోరియం లో ముఖ్యఅతిథిగా పాల్గొన్న మహబూబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్యా మురళి నాయక్ దంపతులు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మురళి నాయక్ మాట్లాడుతూ.నా నియోజక వర్గం నుండి నాట్య కళాకారులు 550 మంది చిన్నారులు పాల్గొన్నందుకు చాలా సంతోషంగా ఉంది.ప్రాచీన కలలు అంతరించి పోతున్నాయన్న తరుణం లో భారత నాట్యం,కూచిపూడి లాంటి నృత్యాలు నేర్చుకొని ప్రపంచానికి చాటి చెప్పేలా మా మానుకోట పేరును తీసుకొస్తున్న చిన్నారులకు ధన్యవాదాలు .ఇలాంటి నృత్య ప్రదర్శనలు చేయడం వల్ల ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉంటారు.ఇలాంటి నృత్యాలు చాలా మంది నేర్చుకొని మన తెలంగాణా కీర్తిని దేశ నలుమూల చాటి చెప్పాలని ఈ సందర్భంగా కోరుకుంటున్నా ..ఈ కార్యక్రమనికి కొంచం ఆలస్యమైంది. ప్రత్యేకంగా నేను ఈ కార్యక్రమం కోసం నియోజక వర్గంలో ఎన్ని కార్యక్రమాలు ఉన్నా నన్ను తప్పకుండా రావాలి మీరు అని ముఖ్యతిగా పాల్గొనాలి తాండవ కృష్ణా కమిటీ సభ్యులు చెప్పడం తో సరే చెప్పా కానీ అనుకోకుండా పార్టీ అధిష్టానం ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా నిజామాబాద్ జిల్లా ఇన్చార్జిగా పంపారు కనుక కాస్త ఆలస్యంగా వచ్చా అయినప్పటికీ ఇలాంటి కళాకారులకు ప్రతి ఒక్కరు ప్రోత్సహించాలని ఇలాంటి వేదికలు మరెన్నో నిర్వహించాలని ఈ సందర్భంగా తెలియజేశారు.అనంతరం ఎమ్మెల్యే డా" భూక్యా మురళి నాయక్ మురళి నాయక్ దంపతులను తాండవ కృషి భారతీయ నృత్యోత్సవ కమిటీ సభ్యులు జ్ఞాపికను బహుమతిగా ఇచ్చి సన్మానించారు.

తరంగాలు
జాతీయ దిన పత్రిక
RNI. TELTEL / 2022 / 83463
Tharangalu Daily News Paper

# 70ఏళ్ల ప్రజల కలను నిజం చేసిన తెలంగాణ జాతిపితకేసీఆర్





**-మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ పుట్టినరోజు సందర్భంగా 3 మొక్కలు నాటిన ఎంపీ రవిచంద్ర**

**హైదరాబాద్,17ఫిబ్రవరి, తరంగాలు:** తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు తెలంగాణ ప్రాంతానికి అన్ని రంగాలలో జరుగుతున్న అన్యాయాలను చూసి తట్టుకోలేక మహోద్యమాన్ని నిర్మించి 70ఏళ్ల ప్రజల కలను నిజం చేశారని రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర కొనియాడారు.తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, తెలంగాణ జాతిపిత కల్వకుంట్ల చంద్రశేఖర రావు పుట్టినరోజు సందర్భంగా ఎంపీ రవిచంద్ర బంజారాహిల్స్ లోటస్ పాండ్ పార్కులో సోమవారం ఉదయం 3 మొక్కలు నాటారు.ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర మాట్లాడుతూ, కేసీఆర్ 10ఏళ్ల పాలనలో రాష్ట్రం అన్ని రంగాలలో గొప్పగా అభివృద్ధి చెంది బంగారుమయంగా రూపుదాల్చిందని వివరించారు.సుమారు 500పైగా సంక్షేమాభివృద్ధి పథకాలను ప్రవేశపెట్టి విజయవంతంగా అమలు చేసిన మహానేత కేసీఆర్ అని ఎంపీ వద్దిరాజు ప్రస్తుతించారు.గోదావరి- కృష్ణా జలాలను అనుసంధానం చేసి బీడు భూములను ఆకుపచ్చగా తీర్చిదిద్దారని,సస్యశ్యామలం గావించారని,30లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని 3కోట్ల మెట్రిక్ టన్నుల దిగుబడికి చేరవేశారన్నారు. హరితహారం,మాజీ ఎంపీ సంతోష్ కుమార్ ప్రారంభించిన గ్రీన్ ఇండియా ఛాలెంజ్ ద్వారా 300కోట్లకు పైగా మొక్కల్ని నాటి పచ్చదనాన్ని,అడవులను బాగా పెంచడం జరిగిందని ఎంపీ రవిచంద్ర పేర్కొన్నారు.ఈవిధంగా కేసీఆర్ ప్రతి ఏటా తన పుట్టినరోజులు ఘనంగా జరుపుకుంటూ నిండూ నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించాలని,తిరిగి రాష్ట్రానికి ముఖ్యమంత్రి కావాలని ఎంపీ వద్దిరాజు ఆకాంక్షించారు.ఈ సందర్భంగా "జిందాబాద్ జిందాబాద్ కేసీఆర్ జిందాబాద్","హ్యాపీ బర్త్ డే కేసీఆర్ హ్యాపీ బర్త్ డే హ్యాపీ బర్త్ డే","లాంగ్ లివ్ లాంగ్ లివ్ కేసీఆర్ లాంగ్ లివ్ ","జై కేసీఆర్ జైజై కేసీఆర్"అంటూ పెద్ద పెట్టున నినాదాలిచ్చారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు గుండ్లపల్లి శేషగిరిరావు, జెన్నాయికోడే జగన్మోహన్,యాదయ్య యాదవ్, జెన్నాయికోడే చంద్రశేఖర్,బొమ్మరాతి వేణుకుమార్ తదితరులు పాల్గొన్నారు.

**కేసీఆర్ ని కలిసి శుభాకాంక్షలు తెలిపిన ఎంపీ రవిచంద్ర**



రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర తెలంగాణ తొలి ముఖ్యమంత్రి,బీఆర్ఎస్ అధ్యక్షులు, తెలంగాణ జాతిపిత కల్వకుంట్ల చంద్రశేఖర రావును కలిసి హృదయపూర్వక పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.ఎంపీ రవిచంద్ర సోమవారం మధ్యాహ్నం మర్కూక్ మండలం ఎర్రవల్లిలోని వ్యవసాయ క్షేత్రానికి వెళ్లి కేసీఆర్ ను కలిసి పుష్పగుచ్ఛమిచ్చి హృదయపూర్వక శుభాకాంక్షలు చెప్పారు.

# ఘనంగా కెసిఆర్ జన్మదిన వేడుకలు

**-పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే పెద్ది**

**నర్సంపేట ఫిబ్రవరి 17 తరంగాలు :** తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మదిన వేడుకలు నియోజకవర్గ వ్యాప్తంగా బి.ఆర్.ఎస్ శ్రేణుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కెసిఆర్ జన్మదిన వేడుకల సందర్భంగా ఆ రక్తదాన శిబిరంలో ఏర్పాటు చేశారు ముఖ్య అతిథిగా పాల్గొన్న మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. తెలంగాణ జాతిపిత రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు 71 వ జన్మదిన శుభ సందర్భంగా నర్సంపేట నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు ప్రజలు ఘనంగా ఉత్సవాలు నిర్వహించడం సంతోషకరమన్నారు. రక్తదాన శిబిరంతో పాటు ప్రతి బి ఆర్ ఎస్ పార్టీ కార్యకర్తలు మూడు మొక్కలు నాటి స్ఫూర్తి నివ్వడం అభినందనీయమన్నారు. కెసిఆర్ ఆనవాళ్లు లేకుండా చేస్తామని ఒక అసమర్థ పాలకులు ఎవరైతే ఉన్నారో వాళ్ల కళ్ళు తెరవాల్సిన అవసరం ఉందన్నారు. కేసీఆర్ ఇచ్చే అటువంటి స్ఫూర్తిముందు రాజనీతి ముందు ఎవరు కూడా పనికిరారు అని తెలిపారు ప్రతి పల్లెకు ప్రతి తండాకు వెళ్లిన కేసీఆర్ పాటలు కేసీఆర్ చేసిన గుర్తులే కంటికి కనబడుతున్నాయని అందరూ అంటున్నారు అన్నారు. ఇప్పటికైనా నడుస్తున్నటువంటి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ









పెద్దలు కళ్ళు తెరిచి కేసీఆర్ ను అవమానపరిస్తే ప్రజలు తిరగబడతారు అనే విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. కాంగ్రెస్ పార్టీ అమలు చేసే ఏ ఒక్క పథకం కూడా చివరిదాకా పూర్తి కాలేదని ప్రతి పథకాన్ని ఆరంభ శిరోత్సవంతోనే ప్రారంభించడం తర్వాత వదిలేయడం రోజుకొక నియమ నిబంధనలు పెట్టి లబ్ధిదారులను, ప్రజలను మోసం చేయడం, అరిగోస పెట్టడం ఇబ్బందుల పాలు చేయడం బాధాకరమన్నారు. ప్రజల్లో కాంగ్రెస్ పార్టీపై విశ్వాసం పూర్తిగా సన్నగిల్లిందని మళ్లీ ఖచ్చితంగా కేసీఆర్ నాయకత్వంలో బిఆర్ఎస్ పాలనే వస్తుందని రాజకీయాలకతీతంగా రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్నటువంటి కెసిఆర్ జన్మదిన వేడుకల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. నర్సంపేట బీఆర్ఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో కేసీఆర్ పుట్టినరోజు సందర్భంగా మండలంలోని గురజాల గ్రామంలో మొక్కలు నాటి కేక్ కట్ చేసి కేసీఆర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు నామాల సత్యనారాయణ మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం ప్రాణాన్ని ఫణంగా పెట్టి సాధించి ప్రత్యేక రాష్ట్రానికి తొలి ముఖ్యమంత్రిగా ఉండి అభివృద్ధిలో అగ్రగామిగా నిలిపిన నాయకుడు కేసీఆర్ అని కొనియాడారు. ఆయన ఇంకా పదికాలాల పాటు ఆరోగ్యంతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి ఈర్ల నరసింహారావులు, క్లస్టర్ ఇన్చార్జీలు మోటూరి రవి, కోమండ్ల గోపాల్ రెడ్డి మోతే పద్మనాభరెడ్డి కొడారి రవి, కడారి కుమారస్వామి, భూక్య వీరన్న, బండారి రమేష్, చిన్న పెల్లి నర్సింగం, గడ్డం కొమరయ్య, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, గ్రామ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కోనాపురంలో ఘనంగా కెసిఆర్ జన్మదిన వేడుకలు

**శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయం ఆవరణలో మొక్కలు నాటి శుభాకాంక్షలు తెలిపిన బీఆర్ఎస్ నాయకులు**

**చెన్నారావుపేట,ఫిబ్రవరి 17, (తరంగాలు):** చెన్నారావుపేట మండలం కోనాపురం గ్రామంలో సోమవారం తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కోనాపురం బీఆర్ఎస్ గ్రామ పార్టీ ఆధ్వర్యంలో నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి ఆదేశాల మేరకు గ్రీన్ ఇండియా చాలెంజ్ లో భాగంగా వృక్షార్చన



కార్యక్రమంలో భాగంగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగాలక్ష వృక్షాలను నాటే కార్యక్రమంలో భాగంగా సోమవారం బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు కోనాపురం శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయం ఆవరణలో మొక్కలు నాటి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వెల్దే సుజాత-సారంగం, మాజీ ఎంపిటిసి గుండాల మహేందర్, రైతు కన్వీనర్ బాణాపురం రాజేందర్, కౌడగాని రాజీరు, ఇందూరి నర్సిరెడ్డి, పున్నం నర్సయ్య, పురం బస్వయ్య, గుజ్జుల బాపురావు, వైనాల శివకుమార్, చిలువేరు నగేష్, బోనాల మల్లయ్య, కాటి రాజు, కొమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

# యాదవుల ఆరాధ్య దైవం లింగమంతుల జాతర పెద్దగట్టు (గొల్ల గట్టు)

**-లింగమంతుల స్వామి పెద్దగట్టు(గొల్లగట్టు) జాతరలో పాల్గొన్న...**
**-ప్రభుత్వ విప్ డాక్టర్ రాంచందర్ నాయక్, మహబూబాబాద్ ఎంపీ బలరాం నాయక్.**





**డోర్నకల్ ఆర్ సి ఫిబ్రవరి 17 (తరంగాలు)** ఐదు రోజులపాటు జరిగే తెలంగాణ రాష్ట్రంలో రెండవ అతిపెద్ద జాతరకు విచ్చేసిన ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రాంచందర్ నాయక్,మహబూబాబాద్ పార్లమెంటు సభ్యులు పోరిక బలరాం నాయక్ కి స్వాగతం పలికి అనంతరం తెలంగాణ రాష్ట్రంలో రెండవ అతిపెద్ద జాతర దూరజ్ పల్లి శ్రీ లింగమంతుల స్వామి పెద్దగట్టు(గొల్లగట్టు) జాతరలో పాల్గొని శ్రీ లింగమంతుల స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి మహబూబాబాద్ జిల్లా,డోర్నకల్ నియోజకవర్గ ప్రజలు మరియు రాష్ట్ర ప్రజలు పాడిపంటలతో సుఖ సంతోషాలతో ఉండాలని మనసారా కోరుకున్న ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రాంచందర్ నాయక్ .

# ఇంద్రహిల్స్ నూతన అధ్యక్షుడిగా వెంకట్ నాయక్ ఎన్నిక



**తరంగాలు కూకట్ పల్లి**
కూకట్ పల్లి నియోజకవర్గం ఆల్విన్ కాలనీ డివిజన్ లోని ఇంద్ర హిల్స్ రెసిడెన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన అధ్యక్షుడిగా వెంకట నాయక్ ఎన్నికయ్యారు. శ్యామ్ రావు విజిల్ గుర్తుతో, వెంకట్ నాయక్ పులి గుర్తులతో పోటీలో నిలబడగా కాలనీ వార్డు కార్యాలయం లో ఉత్కంటభరితంగా జరిగిన ఎన్నికల్లో 445 ఓట్లు పోల్ అవగా చెల్లని 3 ఓట్లు తీసేయగా 147 ఓట్లు విజిల్ గుర్తుకు రాగ 296 ఓట్లు పులి గుర్తుకు రావడంతో వెంకట్ నాయక్ 149 ఓట్ల అధిక్యం తో గెలుపొందారు.అనంతరం అయన మాట్లాడుతూ తనపై నమ్మకం తో కాలనీ ప్రజలు ఎన్నికల్లో ఓట్లు గెలిపించినందుకు తన గెలుపుకు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేస్తున్నానన్నారు.భాద్యతయుతంగా కాలనీ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని అన్నారు.

# ఆశ్రమ పాఠశాలలు వసతి గృహాల ఆకస్మిక తనిఖీ





**మహబూబాబాద్ జిల్లా బ్యూరో ఫిబ్రవరి 17 (తరంగాలు)** సోమవారం జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, బయ్యారం మండలం ఇస్లాపురం లోని ఆశ్రమ ఉన్నత పాఠశాల (వసతి గృహం)ను ఆకస్మికంగా తనిఖీ చేశారు, ఈ సందర్భంగా ఆయన వసతి గృహంలోని కిచెన్ షెడ్, స్టోర్ రూమ్, డైనింగ్ హాల్, స్టడీ రూమ్, టాయిలెట్స్, తరగతి గదులు, పరిసరాలను పరిశీలించారు,స్టడీ అవర్ లో ఉన్న పిల్లలతో మాట్లాడారు,పిల్లల ఆరోగ్యం పై వైద్య సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు,మెనూ ప్రకారం పక్కాగా అమలు చేయాలని నాణ్యమైన ఆహార పదార్థాలను వెంట వెంటనే తయారుచేసి అందించాలన్నారు, ప్రతి సబ్జెక్టుల వారిగా ప్రత్యేక శ్రద్ధ వహించి పిల్లలకు ఆహ్లాదకరమైన వాతావరణంలో విద్య బోధనలు అందించాలన్నారు,పిల్లలకు షెడ్యూల్ ప్రకారము వైద్య పరీక్షలు నిర్వహించాలన్నారు, వారి యొక్క వ్యక్తిగత వివరాలు, ఆరోగ్య విద్య విషయాలపై ప్రతినిత్యం గమనిస్తూ ఉండాలన్నారు,భోజనం సిద్ధం చేసే సిబ్బంది తగిన జాగ్రత్తలు పాటిస్తూ భోజనం సిద్ధం చేయాలన్నారు, వసతి గృహాల పరిసరాలలో సానిటేషన్ చేస్తూ పరిశుభ్రముగా ఉంచుకోవాలని సూచించారు, కలెక్టర్ వెంట సంబంధిత సిబ్బంది ఉన్నారు.

## కేసీఆర్ జన్మదినం సందర్భంగా పిహెచ్సీలో పండ్లు పంపిణీ చేసిన బిఆర్ఎస్వీ





**ఆలేరు ఆర్సీ, ఫిబ్రవరి 17(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో సోమవారం రోజు ఉద్యమ విజేత, తెలంగాణ జాతిపిత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి ప్రభుత్వ హస్పటల్ లో ఉన్న వారికి బీఆరెస్వి ఆద్వర్యంలో పండ్లు పంపిణీ చేయడం జరిగింది.పల్లెపాడు, రహీంఖాన్ పేట గ్రామాల్లో బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖల ఆధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్వీ మండల స్థాయి, గ్రామ స్థాయి నాయకులు,మహిళలు పాల్గొన్నారు.

## ఎస్సీ ల ఏ బి సి డి వర్గీకరణ విజయాన్ని ఆకాంక్షిస్తూ సదస్సు





**మహబూబాబాద్ జిల్లా బ్యూరో ఫిబ్రవరి 17 (తరంగాలు)** ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపన్న మాదిగ నాయకత్వంలో బేగంపేట ఐ ఎ ఎస్, ఐ పి ఎస్ ఆఫీసర్ క్లబ్ లో జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, మాజీ మంత్రి మోత్కుపల్లి నర్సింహులు , నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం, మానుకొండూరు ఎమ్మెల్యే డా. కంభంపాటి సత్యనారాయణ కలిసి అమరవీరుల చిత్రపటానికి నివాళులు అర్పించినారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ జాతీయ కార్యదర్శి కోంద్ర ఎల్లయ్య మాట్లాడుతూ. 30 సం.రాలుగా న్యాయపరమైన ఎస్సీ వర్గీకరణ డిమాండ్ ను ఇచ్చిన మాట ప్రకారం ఏ బి సి డి వర్గీకరణ చేపించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎమ్మార్పీఎస్ రాష్ట్ర పక్షాన కృతజ్ఞతలు తెలియజేస్తూ. ఎస్సీ వర్గీకరణ సమస్య మొత్తాన్ని తన భుజ స్కందాలపై వేసుకొని శ్రమించిన ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, యావత్ మాదిగ జాతి మొత్తం రుణపడి ఉంటుందని మార్చి నెలలో మాదిగ, మాదిగ ఉపకులాల విజయోత్సవ సభ లక్షలాది డప్పులతో హైదరాబాదులో ఉన్న పరేడ్ గ్రౌండ్ లో మాదిగ ఛలో హైదరాబాద్ అనే కార్యక్రమాన్ని నిర్వహించదలచినాము. ఈ బహిరంగ సభకు రాష్ట్రంలో ఉన్న అన్ని గ్రామాల మాదిగలు, మాదిగ ఉప కులాలు తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిస్తున్నాం. సామాజిక ఉద్యమా నేత దళిత రత్న అవార్డు గ్రహీత ఎమ్మార్పీఎస్ జాతీయ కార్యదర్శి కొంద్ర ఎల్లయ్య మాదిగ, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అవార్డు గ్రహీత.

## తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ జన్మదిన వేడుకలు



**మహబూబాబాద్ జిల్లా బ్యూరో ఫిబ్రవరి 17 (తరంగాలు)** తెలంగాణ తొలి ముఖ్యమంత్రి భారాస అధినేత శ్రీ కేసీఆర్ జన్మదిన సందర్భంగా ఎర్రవెల్లి నివాసం లో కలిసి వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన భారస జిల్లా అధ్యక్షులు మహబూబాబాద్ మాజీబిపార్లమెంట్ సభ్యులు కవిత మాలోత్ డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే రెడ్యా నాయక్.

# రాష్ట్రం కోసం ప్రాణత్యాగానికి సిద్ధపడ్డ మహనీయుడు కెసిఆర్









**-బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు,ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి**

**-రాయపర్తిలో ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు**

**రాయపర్తి, 17ఫిబ్రవరి, తరంగాలు :** తెలంగాణ ప్రజలు కన్న కలలు సాకారం కావాలంటే రాబోవు రోజుల్లో కేసీఆర్ మళ్లీ అధికారంలోకి రావాలని బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు,ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు.సోమవారం రాయపర్తి మండల కేంద్రంలోని బిఆర్ఎస్ మండల పార్టీ కార్యాలయంలో భారత రాష్ట్ర సమితి అధినేత, తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కే. చంద్రశేఖర్ రావు జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని బిఆర్ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఉద్యమ నాయకునికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం బస్టాండ్ వరకు బైక్ ర్యాలీ తీస్తూ బస్టాండ్ వద్ద టపాసులు పేల్చి సంబురాలు చేసుకున్నారు.ఈ సందర్భంగా పరుపాటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రం కోసం కేసీఆర్ ప్రాణత్యాగానికి సిద్ధపడి రాష్ట్రం సాధించారని తెలిపారు. ప్రాంత అభివృద్ధి, అన్నివర్గాలకు సమన్యాయం చేసిన ఘనత కేసీఆర్కే దక్కిందని తెలిపారు. భగవంతుడి ఆశీర్వాదంతో నిండు నూరేళు చల్లగా, ఆయురోగ్యాలతో ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాయపర్తి మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి, మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, మండల పార్టీ అధికార ప్రతినిధి తాళ్లపెల్లి సంతోష్ గౌడ్, మండల పార్టీ నాయకులు బందెల బాలరాజ్, ఎలమంచ శ్రీనివాస్ రెడ్డి, రాయపర్తి మాజీ సర్పంచ్ గారే నర్సయ్య, మాజీ ఎంపీటీసీ ఐత రామ్ చందర్, రాయపర్తి గ్రామ పార్టీ అధ్యక్షుడు ముద్రబోయిన సుధాకర్, గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి చందు రామ్,పార్టీ ముఖ్య నాయకులు గజవెల్లి ప్రసాద్, గాదె రవీందర్ రెడ్డి, జగన్, చెడుపాక కుమార్, సంధి దేవేందర్ రెడ్డి, ఐత కుమార్, చందు నాయక్, గబ్బేట యాకయ్య, గుడ్ల గురునాథం, ఎల్లస్వామి, సాయి గౌడ్, చందు సతీష్, ఉబ్బని సింహాద్రి, కోశోర్, ఐత రవి, ఉబ్బని మధు, నేతవత్ శ్రీధర్,తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ లోకి చేరికలు







**-గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి**

**రాయపర్తి,17ఫిబ్రవరి, తరంగాలు :** బీఆర్ఎస్ పార్టీలో చేరిన పలువురికి గులాబీ కండువా కప్పి ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి పార్టీలోకి ఆహ్వానించారు.సోమవారం రాయపర్తి మండలం బాలునాయక్ తండా గ్రామంలోని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అయిన భూక్య జగన్,కేశ,ఆదిత్య,అమ్మి, బుజ్జి, కైక,నీలా,కవిత,వినోద, సునీత తదితరులు బిఆర్ఎస్ పార్టీ లో చేరగా మాజీ మంత్రి, పాలకుర్తి బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి పార్టీలో చేరిన వారికి గులాబీ కండువా కప్పి ఆహ్వానించారు.

**బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం**

రాయపర్తి మండలం బాలునాయక్ తండా గ్రామంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు భూక్య హర్యా, బానోత్ పన్న, బానోత్ రవి, భూక్య రాము కుటుంబలను ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి పరామర్శించి,ఆర్థిక సహాయం జేశారు.ఈ కార్యక్రమంలో రాయపర్తి మండల మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి, జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్లి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, మండల పార్టీ అధికార ప్రతినిధి తాళ్లపెల్లి సంతోష్ గౌడ్, మండల పార్టీ నాయకులు ఎలమంచ శ్రీనివాస్ రెడ్డి,లేతకుల మధుకర్ రెడ్డి,మాజీ సర్పంచ్ లు జగన్, నలామాష సారయ్య, గూబ ఎల్లయ్య స్థానిక నాయకులు , తదితరులు పాల్గొన్నారు.

## జెడి ఫౌండేషన్ ఆధ్వర్యంలో కాళోజి గ్రంథాలయం ప్రారంభం



**నెక్కొండ,ఫిబ్రవరి 17,( తరంగాలు):** నెక్కొండ మండలంలోని బొల్లికొండ గ్రామంలో రిటైర్డ్ ప్రొఫెసర్ రచయిత డాక్టర్ అనంతలక్ష్మి, జేడి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కాళోజి గ్రంథాలయాన్ని ఫౌండేషన్ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ కవిత రెడ్డి, ముఖ్య అతిథులుగా విచ్చేసి ప్రారంభించారు. గ్రంథాలయాల ను పెంపొందించుకుంటూ పోతే చదవడం అనే సంస్కృతి అందరిలో పెరుగుతుందన్నారు.బొల్లి కొండ గ్రామంలో ప్రతి ఒక్కరూ పుస్తక పాఠాలు అలవాటు చేసుకోవాలన్నారు. ఫౌండేషన్ వ్యవస్థాపకులు ప్రజల తరఫున కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జెడి ఫౌండేషన్ సభ్యులు అశోక్,రమేష్ నాయక్, సాంబయ్య, సామాజిక కార్యకర్తలు రాములు,అధ్యక్షులు బానోతు సంతోష్, రమేష్, బాబర్,గోపి, సురేష్, యాకోబు ,నాట, పవన్ కళ్యాణ్,రామచంద్రు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.






# ఆ రోజు కోసం ఎదురుచూస్తున్నా సాయిపల్లవి

ఇటీవల ఓ ఇంటర్వ్యూలో తన మనసులోని కోరికను బయటపెట్టేసింది సహజనటి సాయిపల్లవి. ఆమెకు జాతీయ అవార్డు అందుకోవాలని ఎంతో ఆశగా ఉందట. దానికి బలమైన కారణం కూడా ఉందట. ఆ విషయం గురించి ఆమె మాట్లాడుతూ 'పెళ్లప్పుడు కట్టుకోమని మా మామ్మ నాకు ఓ చీర ఇచ్చింది. అప్పుడు నాకు 21ఏళ్లు. అప్పటికింకా నేను సినిమాల్లోకి ఎంట్రీ ఇవ్వలేదు. అసలు ఆ ఆలోచనే లేదు. పెళ్లి చేసుకునేటప్పుడు కట్టుకుందామని ఆ చీర దాచుకున్నాను. కొనేళ్లకు అనుకోకుండా 'ప్రేమమ్'తో నటిని అయ్యాను. 'ఫిదా'తో మంచి పేరొచ్చింది. ఏదో ఒక రోజు తప్పకుండా ఒక ప్రతిష్టాత్మక అవార్డు కూడా అందుకుంటాననే నమ్మకం వచ్చింది. అందుకే.. జాతీయ అవార్డు అనేది నిజంగా నాకొస్తే.. అప్పుడు మా మామ్మ ఇచ్చిన చీర కట్టుకొని ఆ అవార్డు అందుకోవాలి అని నిశ్చయించుకున్నా. నిజంగా అవార్డు వచ్చినా, రాకపోయినా.. ఆ చీర ధరించే వరకూ ఆ ఒత్తిడి మాత్రం నన్ను వదలదు.' అంటూ చెప్పుకొచ్చింది సాయిపల్లవి. నిజానికూడా ఈ దఫా సాయిపల్లవికి నేషనల్ అవార్డు పక్కా అని పలువురి అభిప్రాయం. 'అమరన్'లోని ఆమె నటనకు తప్పకుండా అవార్డు వస్తుందని చాలామంది నమ్ముతున్నారు. అదే జరిగితే సాయిపల్లవి ఒత్తిడీ తీరుతుంది. అభిమానుల ఆకాంక్షా నెరవేరుతుంది.

# సందీప్ కిషన్ మజాకా టీం క్రేజీ ప్లాన్..

## రావులమ్మ సాంగ్ లైవ్ ఫిల్మ్ షూట్ చూశారా..?

టాలీవుడ్ యాక్టర్ సందీప్ కిషన్ కాంపౌండ్ నుంచి వస్తోన్న చిత్రం మజాకా . ధమాకా ఫేం త్రినాథరావు నక్కిన దర్శకత్వం వహిస్తున్నాడు. పెళ్లి చూపులు ఫేం రీతూ వర్మ హీరోయిన్‌గా నటిస్తుంది. రావు రమేశ్, మన్మథుడు ఫేం అన్షు కీలక పాత్రలు పోషిస్తున్నారు. మాస్ ఎంటర్‌టైనర్‌గా వస్తోన్న ఈ చిత్రం ఫిబ్రవరి 21న విడుదల కానుంది. ఈ నేపథ్యంలో ప్రమోషన్స్‌లో ఫుల్ బిజీగా ఉంది టీం. కాగా సందీప్ కిషన్ టీం తొలిసారి సరికొత్త ప్రయోగం చేస్తోంది. ఈ మూవీ నుంచి రావులమ్మ సాంగ్ లైవ్ ఫిల్మ్ షూట్ ఎలా ఉండబోతుందో తెలియజేసింది. సాంగ్ షూట్‌కు సంబంధించిన ఫుల్ వీడియోను షేర్ చేసింది. ఇండస్ట్రీలో తొలిసారి ఇలాంటి ప్రయోగంతో ప్రేక్షకుల ముందుకొస్తూ.. సినిమాపై క్యూరియాసిటీ పెంచుతోంది. ఇప్పటికే ఈ మూవీ నుంచి విడుదల చేసిన బ్యాచిలర్స్ ఆంథెమ్ సాంగ్‌తోపాటు మెలోడీ ట్రాక్ యే లైఫ్ అందామా? పాటలకు మంచి స్పందన వస్తోంది. మజాకా నుంచి ఇప్పటికే లాంచ్ చేసిన టైటిల్, ఫస్ట్ లుక్‌లో సందీప్ కిషన్ పంచె కట్టులో కనిపిస్తూ సందడి చేస్తున్నాడు. ఆర్కే బీచ్‌లో మందుకొడుతున్న ఇద్దరినీ స్టేషన్‌కు తీసుకొచ్చాం సార్.. హీరోహీరోయిన్లు స్టేషన్‌లో ఉన్న సీన్లతో మొదలైన టీజర్‌లో.. అక్కడ పోసుకున్నది బీరు కాదండి.. నా ఉసురు అని సందీప్ కిషన్ అంటుంటే.. నాకు తెలియక అడుగుతున్నాను బీర్ బెటరా.. విస్కీ బెటరా అని అడుగుతోంది రీతూవర్మ. దీనికి రకుల్ బెటరా.. రెజీనా బెటరా అంటే ఏం చెప్తానండీ రీతూ వర్మ డైలాగ్స్ సినిమాపై అంచనాలు పెంచేస్తున్నాయి. ఈ మూవీని ఏకే ఎంటర్ టైన్ మెంట్స్, హాస్య మూవీస్, జీ స్టూడియోస్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి.

# రెడ్ చీరలో అదరగొడుతున్న దేత్తడి హారిక..



దేత్తడి హారిక.. ఈ చిన్నదాని గురించి ప్రత్యేకంగా పరిచయం చేయాల్సిన అవసరం లేదు. యూట్యూబ్ స్టార్ గా తెలుగు రాష్ట్రాల్లో మంచి క్రేజ్ సొంతం చేసుకుంది ఈ ముద్దుగుమ్మ. తెలంగాణ యాసలో మాట్లాడుతూ.. యూట్యూబ్ లో అందరికీ ఇచ్చిపడేసే వీడియోలతో నెట్టింట బాగా పాపులర్ దేత్తడి హారిక. సోషల్ మీడియా ద్వారా వచ్చిన క్రేజ్ తో ఈ చిన్నది బిగ్ బాస్ గేమ్ షోలో అవకాశం అందుకుంది. నాగార్జున హోస్ట్ గా చేసిన బిగ్ బాస్ సీజన్ 4లో కంటెస్టెంట్ గా పాల్గొంది. హౌజ్‌లో తనదైన అల్లరి పనులతో టాప్ 5లో నిలిచి అందరి దృష్టిని ఆకర్షించింది. తాజాగా తన ఇంస్టాగ్రామ్ అకౌంటులో కొన్ని ఫొటోస్ షేర్ చేసింది ఈ భామ. 9 సెప్టెంబర్ 1997న తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాద్ లో ఓ హిందూ కుటుంబంలో జన్మించింది అందాల తార అలేఖ్య హారిక. ఈ బ్యూటీకి వంశీ కార్తీక్ అనే ఒక సోదరుడు కూడా ఉన్నాడు. సోషల్ మీడియాలో ఈ చిన్నదాన్ని ఫాలో అయ్యేవారి సంఖ్య ఎక్కువే.. హైదరాబాద్ లోని ఓ పాఠశాలలో స్కూలింగ్ విద్య పూర్తిచేసింది. మెహదీపట్నంలో ఉన్నసెయింట్ ఆన్స్ కళాశాల నుంచి బ్యాచలర్ అఫ్ బిజినెస్ అడ్మినిస్ట్రేషన్ నుంచి డిగ్రీ పట్టా పొందింది ఈ వయ్యారి భామ. అలేఖ్యకు చిన్నప్పటి నుంచి డ్యాన్స్‌పై మక్కువ ఎక్కువ. చిన్నప్పటి నుంచి కొరియోగ్రాఫర్ కావాలని కోరిక. 2015లో ఆమె హైదరాబాద్‌లోని అమెజాన్ డెవలప్‌మెంట్ సెంటర్‌లో ఎగ్జిక్యూటివ్‌గా చేరారు. అలేఖ్య దాదాపు మూడు సంవత్సరాలు అక్కడ పని చేసింది. ఆతర్వాత సోషల్ మీడియాలో పాపులర్ అయ్యింది. కొన్ని సినిమాల్లోనూ నటించింది. అలాగే ప్రైవేట్ ఆల్బమ్స్ లోనూ నటించింది దేత్తడి హారిక.

# మరో ఘనతను దక్కించుకున్న అలియాభట్



బాలీవుడ్ క్యూట్ బ్యూటీ అలియాభట్‌కు మరో ఘనత సాధించింది. ఇన్‌స్టాగ్రామ్‌లో ప్రపంచవ్యాప్తంగా అత్యంత ప్రతిభావంతమైన హీరోయిన్ల జాబితాలో రెండో స్థానంలో నిలిచారు. ఇన్‌ఫ్లుయెన్సర్ మార్కెటింగ్ ప్లాట్‌ఫామ్ హైప్ ఆడిటర్ తాజాగా విడుదల చేసిన నివేదికలో అలియా సెకెండ్ ప్లేస్ సొంతం చేసుకుంది. జెన్నిఫర్ లోపెజ్ వంటి అంతర్జాతీయ నాయికలను వెనక్కినెట్టి అలియా టాప్‌లో ఉండడం ప్రత్యేకత సంతరించుకుంది. ఈ సందర్భంగా అభిమానులు ఆమెను విష్ చేస్తున్నారు. సోషల్ మీడియాలో అలియాకు ఉన్న ఫాలోయింగ్ గురించి తెలిసిందే! ఇన్‌స్టాగ్రామ్‌లో ఆమెను 8 కోట్ల మందికి పైగా ఫాలో అవుతున్నారు. ఎప్పుడూ తన సినిమా, వ్యక్తిగత విశేషాలను అలియా ఫ్యాన్స్‌తో పంచుకుంటుంటారు. ఫొటోషూట్‌లతో ఆకట్టుకుంటారు. గతేడాది కూడా టైమ్స్ మ్యాగజైన్ విడుదల చేసిన '100 మోస్ట్ ఇన్‌ఫ్లూయెన్షియల్ పీపుల్ ఆఫ్ 2024' జాబితాలోనూ చోటు దక్కించుకుంది అలియా. గత ఏడాది ఆమె 'జిగ్రా'తో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. భారీ అంచనాల మధ్య విడుదలైన ఆ చిత్రం మిశ్రమ ఫలితాలకు పరిమితమైంది. తాజాగా అలియాకు సంబంధించిన వార్తలు నెట్టింట వైరల్ అవుతున్నాయి. ప్రభాస్, హనురాఘవపూడి కాంబినేషన్‌లో రానున్న ఫౌజీ సినిమాలో అలియా యువరాణి పాత్రలో కనిపించనున్నట్లు టాక్ నడుస్తోంది. నాగ్ అశ్విన్ సినిమాలోనూ ఆమె నటించనున్నట్లు వారలు వస్తున్నాయి. ఈ వార్తలో ఎంత వరకు నిజం ఉంది అనేది అధికారిక ప్రకటన వస్తే తప్ప తెలియదు.

Printed,Published by,Owened by GADDAM NAGARAJU & Printed at ,arun publication ,HNO 51/1 indhiramma colony,phase 1,nizampet, Hyderabad RNI. NO TELTEL/2022/83463 & Published at .HNO 3-123shivanagar colony,Ellanda, Wardhannapet, warangal 506313.. telangana
EDITOR : GADDAM NAGARAJU . CELL :9494923460 . Website : WWW.tharangalu.com Email : nagarajugaddam009@gmail.com